


## రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కి స్వాగతం పలికిన అదనపు కలెక్టర్ మధుసూదన్

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
ఆదివారం 12, ఫిబ్రవరి 2023 16 పేజీలు








# భద్రాద్రి.. మూడు ముక్కలు

## మూడు పంచాయతీలుగా మారనున్న భద్రాద్రి

- ఇప్పటికే కార్యాలయాల గుర్తింపు
- సిబ్బంది నియామకానికి కసరత్తు
- ఆగ్రహావేశాలతో రగిలిపోతున్న ప్రజలు
- భద్రాద్రి విఛ్చిన్నానికి కుట్ర అంటున్న ప్రజాసంఘాలు
- అభివృద్ధి కోరితే .. విఛ్చిన్నం చేస్తారా
- నాడు ముంపు మండలాలు ఆంధ్రలో కలపడం ప్రజావ్యతిరేకమన్నారు .. నేడు ప్రజాభిప్రాయంతో సంబంధం లేకుండా విఛ్చిన్నం చేస్తున్నారు : ప్రతిపక్షాలు, వామపక్షాలు

**భద్రాచలం, ప్రభాతవార్త : దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం రాష్ట్ర విభజన నాటి నుండి నేటి వరకు అంచెలంచెలుగా ఉనికిని కోల్పోతూ సుమారు 80వేల జనాభా కలిగిన మేజర్ గ్రామపంచాయతీ నుండి మూడు ముక్కలుగా విభజించబడుతూ కుగ్రామపంచాయతీగా రూపాంతరం చెందినది. భద్రాచలంలోని మరో రెండు కొత్త పంచాయతీల ఏర్పాటు కొరకు ఇటీవల కాలంలో జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలతో స్థానిక అధికారులు భవన సముదాయాలను పరిశీలించి నివేదిక సమర్పించినట్లు సమాచారం.**

అత్యంత వేగవంతంగా పంచాయతీలు ఏర్పాటు చేసి పాలనా పరమైన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. అవకాశం ఉంటే సార్వత్రిక ఎన్నికలకు ముందుగానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, ఇప్పటికే ప్రభుత్వం అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. శనివారం అసెంబ్లీ సాక్షిగా జీవో నెంబర్ 45ను అమలు చేస్తూ నూతన పంచాయతీలను త్వరిత గతిన ఏర్పాటు చేయమని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేసింది. నేడో .. రేపో .. గెజిట్‌నోట్ విడుదల చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. గెజిట్ నోట్ విడుదల అనంతరం ఒక్కసారిగా భద్రాచలం చరిత్ర విఛ్చిన్నం కాబోతుందని, మూడు ముక్కలుగా విడిపోతుందని ప్రజాసంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. భద్రాచలం, సారపాక, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా రాజంపేటలను

# తేదీ.. రాసిపెట్టుకోండి

- 2024 జనవరి 26న ఉక్కు ఫ్యాక్టరీకి శంకుస్థాపన
- అధికారంలోకొస్తాం.. హామీలు నెరవేరుస్తాం..
- పోడు పట్టాల విషయంలో కేసీఆర్‌వి ఒట్టిమాటలే..
- ఈ బాధ్యత కొత్త ప్రభుత్వమే తీసుకుంటుంది
- ఇల్లెందు పాదయాత్రలో రేవంత్‌రెడ్డి




ఇల్లెందు, ప్రభాతవార్త : 2024లో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీనే అని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. వచ్చే ఏడాది జనవరి 26న కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బయ్యారం ఉక్కు పరిశ్రమకు తామే శంకుస్థాపన చేస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇల్లెందులో హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా శనివారం సాయంత్రం జగదాంబ సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉదయం నుంచి బొగ్గు గని జేకే-5 గనిని సందర్శించామన్నారు. కేసీఆర్ పక్షాన గుర్తింపు సంఘంలో చేరి, సింగరేణి కార్మికులకు ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. సింగరేణి అధికారి తప్పుడు లెక్కలతో ఒక గిరిజనునికి ఏభై ఎకరాల నష్టం జరిగిందన్నారు. ఇల్లెందును రెవెన్యూ డివిజన్‌తో పాటు, అదనపు మండలాలు చేయాలని పలు పార్టీల నాయకులు కోరారు. ఈ ప్రాంత

## తీర్థాల జాతరకు పటిష్టమైన పోలీసు బందోబస్తు

### పోలీస్ కమిషనర్

ఖమ్మం రూరల్, ప్రభాతవార్త
మహాశివరాత్రి సందర్భంగా జిల్లాలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీసు కమిషనర్ విష్ణు ఎస్.వారియర్ తెలిపారు. శనివారం ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల సంగమహేశ్వరస్వామి




ఆలయాన్ని పోలీస్ కమిషనర్ సందర్శించారు. జాతరకు భక్తులు

## ట్రాక్టర్, బైక్ ఢీకొని ఇద్దరు మృతి

కరకగూడెం మండలం సీతారాంపురంలో ఘటన






## కేటీపీఎస్ ఏడోదశ కోల్‌ప్లాంట్‌లో ప్రమాదం

- ఏఈ తో పాటు మరో ఇద్దరు ఆర్టీజన్లకు తీవ్ర గాయాలు
- మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలింపు
- టీఎస్‌జెన్కో యాజమాన్యంతో మాట్లాడిన ఎంపీ నామా నాగేశ్వరరావు





వివరాలు మెయిన్‌లో...

# భద్రాద్రి మూడు ముక్కలు

**(మొదటి పేజీ తరువాయి..)**

గ్రామపంచాయతీలుగా తీర్మానం చేస్తూ జనాభా ప్రతిపాదికన భద్రాచలం పంచాయతీను భద్రాచలం, సీతారాంనగర్, శాంతినగర్ అను మూడు పంచాయతీలు గాను, బూర్గంపహాడ్ మండలం సారపాక పంచాయతీను సారపాక మరియు ఐటీసీగాను విభజిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిశంబర్ 16,2022న పంచాయ తీరాజ్ మరియు రూరల్ డెవలప్‌మెంట్ శాఖ జీవో ఎం.ఎస్ నెంబర్ 45 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. భద్రాచలం, సారపాక గ్రామపంచాయతీలు పాలకవర్గం లేక కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు రాక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నది. 2018వ సంవత్సరం నుండి ఈ పంచాయతీలో ఒక ప్రత్యేక అదికారుల ఆధ్వర్యంలో నిర్వహిం చబడుతున్నవి. కేవలం ప్రజలు కట్టే ఇంటిపన్నుల మీదే ఆదారపడి అధికభాగం కార్యక్రమాలను నిర్వహిస్తుంది. 2005వ సంవత్సరంలో భద్రాచలం గ్రామపం చాయతీని మున్సిపాలిటీగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీనిపై ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న భద్రాచలం పంచాయతీని మున్సిపాలిటీగా మార్చ దంపై గిరిజన సంఘాలు కోర్టును ఆశ్రయించడంతో ప్రభుత్వ ఉత్తర్వులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. నాటి నుండి రాష్ట్ర హై కోర్టులో ఈ విషయం నడుస్తూనే ఉంది. అప్పటి కోర్టు విషయాలపై తెలంగాణ హై కోర్టు భద్రాచలం, సారపాక, రాజుపేట పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేది .. లేనిది తేల్చాల్సిందిగా ఎన్నికల అధికారులను ఆదేశించారు. దీనిపై ఎన్నికల అధికారులు పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం ఎలక్షన్లు నిర్వహించడానికి కావాల్సిన వాతావరణం పంచాయతీ రాజ్ శాఖ కల్పించాలని, దీనికి పూర్తి బాధ్యత పంచాయతీరాజ్ శాఖదేనని హైకోర్టుకు వివరించడం జరిగింది. దీనిపై హై కోర్టు పంచాయతీరాజ్‌శాఖ వివరణ కోరగా మున్సిపాలిటీ జాబితాలో చేర్చినటువంటి ఈ పంచాయతీలను ఆ జాబితా నుండి తొలగించి పంచాయతీలకు అప్పజెపుతామని పేర్కొంటూ ప్రభుత్వం తరుపున హై కోర్టులో కౌంటర్ దాఖలు చేయడం జరిగింది. ఈ పంచాయతీలలో ఎన్నికలు నిర్వహించడంతో ప్రభుత్వం విఫలమైందని టతెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేస్తూ చివరి అవకాశం కల్పిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసింది. హైకోర్టు న్యాయమూర్తులు ఛీఫ్ జస్టిస్ ఉజ్జల్‌భయాన్, జస్టిస్ సీ.వీ.భాస్కర్‌రెడ్డితో కూడిన డివిజన్ బెంచ్ కోర్టు ప్రధానకార్యదర్శిని పిలిచి ప్రభుత్వం ఎన్నికలు జరిపేదిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. దీంతో ప్రభుత్వం జిల్లా పంచాయతీ శాఖ అధికారులను అవసరమైన చర్యలను చేపట్టాల్సిందిగా ఆదేశించడం జరిగింది. జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారులు భద్రాచలంలోని 21 వార్డులను మూడు పంచాయతీలుగా విభజిస్తూ భద్రాచలం -1,సీతారాంనగర్ -2,శాంతినగర్ -3గా విభజించడం జరిగింది. బూర్గంపహాడ్ సారపాక పంచాయతీను జాతీయ రహదారికు ఇరువైపున రెండు పంచాయతీలుగా ఏర్పాటు చేయడం జరిగింది.

భద్రాచలం -1 పంచాయతీలోకి 1, 2, 3, 4, 5, 6, 7, 8, 10, 11, 12, 13, 20 వార్డులకు సంబంధించిన 700.4 ఎకరాల భూభాగంతో కూడిన ముదిరాజ్ బజార్, అంబసత్రం, రామాలయం ఏరియా, రాజవీధి, సూపర్‌బజార్, శిల్పినగర్, రెవెన్యూ కాలనీ, అశోక్‌నగర్,ఇండస్ట్రియల్ ఏరియా,ఏఎంసీ కాలనీలను కేటాయిం చడం జరిగింది. దీనికి సంబంధించిన కార్యాలయం ఇప్పటికే విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్యాలయాన్ని కొనసాగిస్తున్నట్లు సమాచారం. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈ పంచాయతీని 24వేల మంది జనాభాతో 13 వార్డులను 21 వార్డులుగా విభజించడం జరిగింది.

సీతారాంనగర్-2పంచాయతీలోకి 14,15,16,17,18,19 వార్డులకు సంబంధిం చిన 349.77 ఎకరాల భూభాగంతో కూడిన వెంకటేశ్వర కాలనీ, సీతారాంనగర్ కాలనీ, వడ్డెర కాలనీ, గోల్డెన్‌స్మిత్‌కాలనీ, రిక్షా కాలనీ, జగదీష్ కాలనీ, లంబాడీ కాలనీ, మైనస్వార్‌కాలనీ, ఎం.పీ కాలనీ, ఎమ్మెల్యే కాలనీ, రాజుపేట కాలనీలను కేటాయిం చడం జరిగింది. 2011 జనాభా లెక్కల ప్రకారం 16వేలు జనాభా ఉన్న ఈ ప్రాంతా న్ని 17 వార్డులుగా విభజించడం జరిగింది. ఇట్టి సీతారాంనగర్ పంచాయతీ కార్యాల యానికి కొత్తమార్కెట్‌లోని ప్రభుత్వ వ్యాపార సముదాయాల్లోని ఒక కాంప్లెక్స్‌ను, మార్కెట్‌యార్డ్‌లోని గోడౌన్‌ను, ఎంపీడీవో కార్యాలయంలో మీటింగ్ హాల్‌ను పరిశీలి ంచి జిల్లా అధికారులకు నివేదికలు సమర్పించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ కార్యాల యానికి అవసరమైన సిబ్బందిని వివిధ పంచాయతీల నుండి, స్థానిక భద్రాచలం పంచాయతీ నుండి కొంతమంది సిబ్బందిని నియమిస్తున్నట్లు సమాచారం.

శాంతినగర్ కాలనీ -3 పంచాయతీలోకి 9వ వార్డులోని 5 బ్లాక్‌లను, 997 ఎక రాల భూభాగంతో కూడిన శాంతినగర్, మెడికల్ కాలనీ, సుభాష్‌నగర్, రాజీవ్ నగర్, కొత్తపేట, ఆదర్శ్‌నగర్, సుందరయ్యనగర్, ఐటిడిఏ కాలనీలను కేటాయించడం జరి గింది. 5 బ్లాకులు కలిగి 2011 జనాభా లెక్కల ప్రకారం సుమారు 10వేల జనా భా కలిగిన ఈ ప్రాంతంను 17 వార్డులుగా విభజించడం జరిగింది. ఈ పంచాయతీ కా ర్యాలయం ఏర్పాటు కొరకు ఐటిడిఏ రోడ్డులోని ఆదర్శ్‌నగర్ కాలనీలోను, జూనియర్ కళాశాలకు ఎదురుగా హాస్టల్ భవనంను పరిశీలించి నివేదిక జిల్లా అధికారులకు పంపినట్లు సమాచారం.

సారపాక -1 పంచాయతీలోకి గాంధీనగర్, భాస్కర్‌నగర్, విద్యానగర్, బసవప్ప క్యాంపు, ఒడియా క్యాంపు, గ్రామపంచాయతీ ఏరియా, పాతసారపాక ప్రాంతాలను కలుపుతూ 1730 ఎకరాలలో భూభాగంలో 17 వార్డులుగా విభజించడం జరిగింది. ఇట్టి పంచాయతీను ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న కార్యాలయంలోని కొన సాగిస్తున్నట్లు అధికారులు తెలియజేశారు.

సారపాక(ఐటీసీ) -2 ఈ పంచాయతీ పరిధిలోనికి శ్రీరాంపురం, ఐటీసీ పిఎస్‌పీడీ కాలనీ, ముత్యాలంపేట, మసీదురోడ్డు, నర్సరీ థియేటర్ ఏరియా, కండక్టర్స్ కాలనీ లను కలుపుతూ 2512.18ఎకరాల భూభాగంలో 15వార్డులను విభజించడం జరిగింది.


**-ఆగ్రహావేశాలతో రగిలిపోతున్న ప్రజలు**

రాష్ట్ర విభజన నాటి నుండి అణువణువునా అన్యాయానికి గురవుతూ వస్తున్న భద్రాచలంప్రభుత్వ నుండి డిశంబర్ 16,2022న వెలువడిన ఉత్తర్వులతో ఒక్కసారిగా ప్రజలలో ఆగ్రహావేశాలు పెల్లుబుక్కాయి. సమైఖ్యాంధ్ర నుండి నేటి వరకు అనేక దఫాలుగా మున్సిపాలిటీ అని, టౌన్ షిప్ అని రకరకాలుగా ఉత్తర్వులు జారీ చేస్తూ ఆచరణలో రాకపోగా 30 సంవత్సరాల పాటు స్థానిక సంస్థల ఎన్నికలు లేక అభివృద్ధికి నోచకోని భద్రాచలం గ్రామపంచాయతీకి ఎట్టకేలకు 2013లో స్థానిక ఎన్నికలు నిర్వహించడం జరిగింది. అది కొనసాగించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన రహితంగా 2018లో మున్సిపాలిటీగా మారుస్తూ ఆచరణ సాధ్యం కానీ ఉత్తర్వులను జారీ చేసి మరొక్కసారి కోర్టు వివాదాలోనికి నెట్టివేసింది. నాటి నుండి నేటి వరకు అభివృద్ధికి నోచుకోని మహాపుణ్యక్షేత్రం భద్రాచలం పాలకుల మోసపూరిత వాగ్దానాలకు బలవుతూనే వస్తున్నదని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. గత కొంతకాలంగా ప్రభుత్వ ప్రకటన తరువాత స్తబ్దతగా ఉండడంతో మూడు పంచాయతీల ఏర్పాటు ప్రక్రియ ఆగినట్లుగా భావించిన ప్రజలు ఇటీవల నూతన పంచాయతీల ఏర్పాటుకు భవన సముదాయాల పరిశీలన ప్రక్రియ తెలియడంతో ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. మూడు పంచాయతీల ఏర్పాటు అన్నది ముమ్మాటికి భద్రాద్రిపై జరుగుతున్న కుట్రగానే భావిస్తామని, తక్షణమే ఇటువంటి ప్రయత్నాలను మానుకుని ప్రజాభిప్రాయానికి విలువ ఇవ్వాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

**-జీవో నెంబర్ 45ను రద్దు చేసి భద్రాద్రిని మున్సిపాలిటీ చేయాలి**

**-ఎమ్మెల్యే పొదెం వీరయ్య**

భద్రాచలం పట్టణాన్ని మూడు పంచాయతీలుగా విభజిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 45ను రద్దు చేసి కేంద్ర ప్రభుత్వంతో భద్రాద్రిని మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య శనివారం అసెంబ్లీ సమావేశంలో స్పీకర్ సాక్షిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. భద్రాచలంను మూడు పంచాయతీలుగా విభజించడం అనేది పుణ్యక్షేత్రం యొక్క ప్రాముఖ్యతను ధ్వంసం చేయడమేనని, రాముడు నడయాడిన ప్రాంతం యొక్క విశిష్టతను గుర్తించిన వారైతే కేంద్రంలో ఉన్న బిజేపీ, రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాలు కలిసి భద్రాచలాన్ని మున్సిపాలిటీ చేయాలని, లేదంటే మేజర్ గ్రామపంచాయతీగానే కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



**-అభివృద్ధి కోరితే .. విచ్చిన్నం చేస్తారా .. సీపీఐ**



భద్రాచలం మూడు పంచాయతీలుగా విభజన చేస్తూ జీవోనెంబర్ 45 విడుదల చేసిన నాటి నుండి భారత కమ్యూనిస్టు పార్టీ నియోజకవర్గ కన్వీనర్, రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ వివిధ కోణాల్లో ఆందోళన చేపడుతూ ఒకానొక దశలో పట్టణ బంద్‌కు పిలుపును కూడా ఇవ్వడం జరిగింది. భద్రాచలంలో మూడు పంచాయతీల ఏర్పాటుకు సంబంధించి శనివారం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టిన ప్రభుత్వం తీరును ఖండిస్తూ ఆయన ఈ విధంగా మాట్లాడారు. భద్రాద్రిని అభివృద్ధి చేయమని, స్థానిక సంస్థల ఎన్నికలు జరపమని కోరితే .. అది చాతకాని ఈ అధికార యంత్రాంగం తమ తప్పును కప్పిపుచ్చుకోవడానికి భద్రాచలాన్ని విచ్చిన్నం చేస్తూ మూడు పంచాయతీలుగా నివేది కలు తయారు చేసి హై కోర్టుకు సమర్పించడం ఇది ప్రజాభిప్రాయానికి వ్యతిరేకమని అన్నారు. నాడు ప్రజాభిప్రాయంతో సంబంధం లేకుండా పోలవరం ముంపు మండలా లను ఆంధ్రప్రదేశ్‌లో కలిపినప్పుడు ప్రజాభిప్రాయంతో పనిలేదా అని, ఇది తీవ్రస్థా యిలో ఖండిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేసిన భారత రాష్ట్ర సమితి నేడు ప్రజాభి ప్రాయానికి వ్యతిరేకంగా మూడు పంచాయతీలు ఏర్పాటు చేయడం నాడు బిజేపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి, మీరు తీసుకున్న నిర్ణయానికి తేడా ఏమీ లేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భద్రాచలం గ్రామపం చాయతీని మూడు పంచాయతీలుగా విభజన చేసే బిల్లును రద్దు చేయాలని, భద్రాద్రి ని ఒకటే గ్రామపంచాయతీగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై సీపీఐ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని సైతం ప్రారంభించారు.

**-ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి .. సీపీయం**

భద్రాచలాన్ని ఒకటే పంచాయతీగా కొనసాగించాలని, ఒకటే పంచాయతీగా ఎన్నికలు నిర్వహించి పాలకమండలి ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని సీపీయం రాష్ట్ర సమితి సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఇప్పటికే పట్టణ కమిటీ ఆధ్వర్యంలో దశల వారీగా ఆదోళన చేపడుతున్నామని, నిరసన కార్యక్రమాలు,పట్టణ బంద్ సైతం నిర్వహించి ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళినప్పటికి ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోవడం సరైనది కాదని అన్నారు. ప్రజా ప్రతినిధుల పాలన లేకపోవడంతో అధికారుల పెత్తనం ఎక్కువై అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని, తక్షణమే భద్రాచలం పంచాయతీకి ఎన్నికలు నిర్వహించి పాలక మండలి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర ప్రభుత్వం రాను రాను సీపీయం ఆధ్వర్యంలో నిర్వహించే పోరాటాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు.



# తేదీ రాసిపెట్టుకోండి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉపాధ్యాయులకు కూడా అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఎక్కడికి వెళ్లినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదనే మాట వస్తుందని రేవంత్ అన్నారు. ఏపేదల్ని, ఆడబిడ్డల్ని, డ్వాక్రా గ్రూపుల వారిని కలిసినా ఎవరు కూడా తమకు న్యాయం చేయాలని కోరారని తెలిపారు. ఆదివాసీ ఆడబిడ్డ మాట్లాడుతుంటే ముఖ్యమంత్రి అడ్డగించారని విమర్శించారు. రాహుల్‌గాంధీ పాదయాత్ర చేసి ప్రజల కష్టాన్ని గుర్తించారని తెలిపారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని మేడారం నుంచి పాదయాత్ర చేస్తున్నట్లు వెల్లడించారు. అర్హులైన అందరికీ పోడు భూములకు పట్టాలు ఇచ్చేందుకు కాంగ్రెస్ పూనుకుంటుందని తెలిపారు. ప్రజల తిరుగుబాటును గుర్తించిన ముఖ్యమంత్రికి వనుకు పుడుతుందని అన్నారు. పేదలకు అండగా ఉండేది కాంగ్రెస్ అన్నారు. తమ డిమాండ్‌తోనే పోడు భూములకు పట్టాలిస్తామని అసెంబ్లీలో ప్రకటించారన్నారు. గతంలో పోడు భూములకు పట్టాలిచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని గుర్తు చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఎకరం భూమికి కూడా పట్టా ఇవ్వలేదని రేవంత్ తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పుడు హరితహారం పేరుతో భూములు లాక్కుంటున్నారని తెలిపారు. 11.50 లక్షల ఎకరాల భూమికి పట్టాలిస్తామన్నారు. అర్హులైన వారికి పట్టాలిస్తామన్నారు. తొమ్మిదేళ్ల కాలంలో ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. అసెంబ్లీని అంగడి పెట్టుకొని పాదయాత్ర దృష్టిలో పెట్టుకొని పాదయాత్రకు రాకుండా కాంగ్రెస్ వారిని ప్రభుత్వం అడ్డుకుంటుందని అన్నారు. పోడు భూములకు పట్టాలివ్వకుంటే ఓట్లు అడిగేందుకు వచ్చేందుకు వచ్చిన వారిని చెట్లకు కట్టేసి తీరుతామని అన్నారు. గజ్వేల్‌లో ఉన్న ఫాంహౌజ్‌లో ఉన్న నీ భూమిని ఎవరైనా అడిగారా, కేవలం తమ తాతల నాటి నుంచి సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ మాయ మాటల్ని నమ్మిద్దని, అర్హులైన 11.50 లక్షల ఎకరాలకు పట్టాలిచ్చే వరకు కాంగ్రెస్ అండగా ఉంటుందని, ఎవరికి బెదరాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. 2014 ఎన్నికల్లో గిరిజనులకు రిజర్వేషన్ పెంచుతామని తొమ్మిదేళ్ల గడిచినా బుద్ధిమంతునికి సద్ది కడితే బొద్దాయి వద్దకు వెళ్లి బోర్లబొక్కలా పండినట్లు, కేసీఆర్ రిజర్వేషన్ పెంచమంటే కేంద్రంపై సాకు చెబుతుందని విమర్శించారు. గిరిజనులకు తీవ్ర నష్టాన్ని కలిగించే వ్యక్తి కేసీఆర్ అన్నారు. వాల్మీకుల్ని ఎస్టీలో చేర్చుతామని చెప్పి మోసం చేశారని అన్నారు. ఆరు శాతం ఉన్న గిరిజనుల రిజర్వేషన్‌ను 10 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. 1/70 యాక్టు ప్రాంతంలో జీవో నెంబర్ 3 ప్రకారం అన్నింటిని అమలు చేయాలన్నారు. ఇక్కడి విషయాలని ఇంటెలిజెన్స్ వారు ఫామ్ హౌస్‌లో ఉన్న కేసీఆర్‌కు పంపండని అన్నారు. ఇల్లెందులో ఏమీ హరి అంటే నాది, మీది నేనే తింటానని ప్రభుత్వ భూములు, సింగరేణి నుంచి వచ్చే సొమ్మంతా హరేమంటున్నారని తెలిపారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏమైందని ప్రశ్నించారు. ఇక్కడి ఎమ్మెల్యే ఏం చేస్తున్నారని, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు అంతా టీఆర్ఎస్ వారే ఉన్నారు కదా ఎందుకు బయ్యారం ఉక్కు పరిశ్రమ ఎందుకు కట్టలేదని ప్రశ్నించారు. నువ్వు వచ్చావు, పోయే కాలం వచ్చిందన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ కడితే 30 వేల మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చేవి. సింగరేణి ద్వారా ఉక్కు పరిశ్రమ కడతామని బొంకారు ఏమైందన్నారు. రైతు రుణమాఫీ, విద్యుత్తు 24 గంటలు ఏమైందన్నారు. కరెంటు ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు పోతుందో తెలియదు, మిరప రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఆరోగ్యశ్రీ పథకం సరిగా అమలు కావడం లేదని అన్నారు. కాలుష్యం ఉండటంతో కిడ్నీల వ్యాధితో బాధ పడి చనిపోతు న్నారని అన్నారు. జనవరి 2024 మొదటి తేదీన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. గ్రామాల్లో తిరిగి ప్రచారం చేసి కాంగ్రెస్ గెలుపు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇళ్ల లేని పేదలకు రూ.5 లక్షలు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సొమ్ము ఇస్తామన్నారు. ఫీజు రియంబర్స్ మెంట్ ఇవ్వక పోవడంతో కేసీఆర్ వచ్చాక ఫీజులు ఇవ్వక పోవడంతో చదువుల్లో పేదోడు చదవ లేక పోతున్నారని అన్నారు. ఆ ఫీజు రియంబర్స్ మెంట్ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే చెల్లిస్తుందన్నారు. రైతుల్ని నట్టేట ముంచారు. రైతుల నెత్తి మీద భారమైనందున రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ కాంగ్రెస్ చేస్తుందన్నారు. రైతు పండించిన పంటను ప్రభుత్వం గిట్టుబాటు ధరతో కొనుగోలు చేసి, దళారి వ్యవస్థను నిర్మూలిస్తుందని భరోసా ఇచ్చారు. 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగాలను భర్తీ చేస్తుందని రేవంత్ తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకంలో రూ.800 కోట్లు బకాయిలు ఉన్నాయని విమర్శించారు. వాటన్నిటిని చేయాలంటే ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని అన్నారు. అభయ హస్తానికి అండగా ఉండాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. అండగా ఉండే వారు చేతులెత్తి చెప్పాలని కోరారు.

# తీర్థాల జాతరకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు

**(మొదటి పేజీ తరువాయి..)**

అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. నిర్వాహకులు ఆలయ స్వాగత ద్వారం మొదలుకొని గర్భాలయం వరకు క్యూలైనను, చలువ పందిళ్లు, పరిసరాలు తిరిగి పరిశీలించారు. సీసీ కెమెరాల ఏర్పాటు, పార్కింగ్, ఆర్టీసీ బస్‌స్టాప్ తదితర ప్రాంతాల దగ్గర బారికేడ్ల ఏర్పాటును పరిశీలించి తగిన సూచనలు చేశారు. వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. స్నానపు ఘాట్, ఇతర ప్రాంతాలలో నిరంతర విద్యుత్ కోసం ట్రాన్స్‌ఫార్మర్లు, జనరేటర్లు, అగ్నిమాపక సిబ్బందితో అందుబాటులో ఉండే విధంగా అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. భక్తుల వాహనాల పార్కింగ్ కోసం కేటాయించిన స్థలంలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డిసిపి (లా అండ్ ఆర్డర్) సుభాష్ చంద్రబోస్, రూరల్ ఏసిపి బస్వారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి రామోజీ రమేష్, ఎస్బీ ఏసిపి ప్రసన్నకుమార్, రూరల్ తహశీల్దార్ సుమ, తీర్థాల సర్పంచ్ బాలు, రూరల్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ రవి పాల్గొన్నారు.

# జర్నలిస్టులు బానిసలు కాదు. -సమాజానికి నాలుగో స్థంభం



### గొంతు నొక్కితే పీఠాలు కదులుతాయి

### మూడో రోజు రిలే దీక్ష విజయవంతం

వైరా, ఫిబ్రవరి11,ప్రభాతవార్త: జర్నలిస్టులు బానిసలు కాదని సమాజంలో వారు ప్రత్యేక భూమిక పోషిస్తున్నారని సమాజంలో నాలుగు స్థంభమైన జర్నలిస్టులను విస్మరిస్తే జర్నలిస్టుల గొంతు నొక్కితే ప్రభుత్వ పీఠాలు కదులుతాయని పలు పార్టీల నేతలు వృత్తి సంఘాల నాయకులు పేర్కొన్నారు. జర్నలిస్టుల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సాధన కమిటీ నిర్వహిస్తున్న రిలే నిరహార దీక్ష మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కాంగ్రేస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు రెండో వార్డు కౌన్సిలర్ బత్తుల గీత, ఎంపిటిసి మట్టూరి కృష్ణారావుతో పాటు కాంగ్రేస్ నాయకులు, గ్రామీణ వైద్యుల జిల్లా అధ్యక్షులు మంల అధ్యక్షులతో పాటు ఆ సంఘం నాయకులు దీక్ష శిబిరానికి వచ్చి సంఘీభావం తెలిపారు. వైరా రిజిస్టర్ డాక్యుమెంట్ నాయకులు మందడపు రామారావుతో పాటు పలువురు నాయకులు జర్నలిస్టులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సహకారం, ప్రోత్సా హంతోనే ప్రభుత్వాలు గద్దెనెక్కాయని ఎన్నికలకు ముందు హామీలు ఇచ్చి మోసం చేస్తే అధికార పీఠం కదిలించేంత శక్తివంతులు జర్నలిస్టులని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వారి న్యాయమైన హక్కుల కోసం పోరాటం చేస్తున్న వారికి తాము ఎల్లవేళలా వెన్నుదన్నుగా నిలుస్తాయని హామీ ఇచ్చారు. అనంతరం కాంగ్రేస్ పార్టీ నాయకులు మట్టూరు కృష్ణారావు, పల్లపు కొండలరావు, పొదిలి హరినాథ్, పువ్వాళ్ళ రాము, పలువురు నాయకులు కొత్తా వెంకటేశ్వరరావు, ఏపూరి రాజారావు, అక్కిశెట్టి మనోహర్, శ్రీను, సూతకాని శ్రీకాంత్, అతావుల్లా, జర్నలిస్టులకు నిమ్మరసం ఇచ్చి మూడో రోజు దీక్షను విరమింపజేశారు.

# నరేష్ మృతి తీరని లోటు



కామేపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: కామేపల్లికి చెందిన ఏబీవీపీ రాష్ట్ర నాయకులు బానోత్ నరేష్ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందటం బాధాకరమని బీజేపీ రాష్ట్ర నేత విద్యాసాగర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్‌రాథోడ్, వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదిర్శ నున్నా రవి, జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీనుయాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుజాతలు అన్నారు. శనివారం జరిగిన నరేష్ సంతాప కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ..... నరేష్ మృతి తీరనిలోటని, వారి సేవలు మరువలేనివని కొనియాడారు. బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. నరేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదే విధంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణలు నరేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్‌నాయక్, ప్రజాపంథా మండల ఆర్గనైజర్ ఎన్వి రాకేష్, అజ్మీర రాజునాయక్, బిజెపి నాయకులు భూక్య శ్రీనునాయక్, జర్పల రామారావు, జర్పల శేషమ్మ, హతిరాం తదితరులు పాల్గొని నరేష్‌కు నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు.

## అబ్బాసుపురంలో ఆంబోతుకు అంత్యక్రియలు



కామేపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: అబ్బాస్‌పురం గ్రామస్తులు ఆంబోతుకు సాంప్రదాయబద్దంగా శనివారం అంత్యక్రియలు ఘనంగా నిర్వహించారు. ఆంబోతు మృతి చెందడంతో గిరిజనులు, గ్రామస్తులు ఆంబోతు మృతదేహానికి మేళతాళాలు, డప్పు వాయిద్యాలతో గ్రామపురవీధుల్లో ప్రత్యేక వాహనంలో ఊరేగించిన అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మూడు కృష్ణప్రసాద్‌నాయక్, దరావత్ లాలు, రవి, దారావత్ హరిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు వ్యాధి నిరోధక టీకాలు



దమ్మపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: మండలంలోని పశువులకు బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం జరుగుతుందని మండల పశువైద్యాధికారి మన్యం రమేష్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలో ఫిబ్రవరి 1వ తేదీ నుండి ఈ కార్యక్రమం ప్రారంభమైందని మూడు బృందాలుగా ఏర్పడి టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. 4నెలల నుండి 8 నెలల వరకూ గల వాటికి ఈ వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని అన్నారు. మండలంలో 1600లు టార్గెట్ కాగా ఇప్పటివ రకూ 910 జీవాలకు టీకాలు వేయడం జరిగిందన్నారు. ఆడదూడరలు రాబోవు కాలంలో వాటి పునరుత్పత్తి సమయంలో ఇబ్బందులు జరగకుండా ఈ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పశుయజమానులు గుర్తించి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మల్కారంలో పర్యటించిన

# మాజీ మంత్రి జలగం

దమ్మపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: మండల పరిధిలోని మల్కారం గ్రామంలో మాజీ మంత్రి జలగం ప్రాసద్‌రావు శనివారం పర్యటించారు. గ్రామంలో జలగం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇటీవల ఉచితంగా మోటర్‌లు పంపిణీ చేయగా వాటిని ఆయన పరిశీలించారు. మల్కారం గ్రామంలో 132,224 సర్వేనెంబర్‌లకు చెందిన భూములకు నూతన పాస్ పుస్తకాలు రాకపోవడంతో ఆ సమస్యను గ్రామస్థులు జలగం దృష్టికి తీసుకురాగా ఆయన అధికారులతో మాట్లాడి పరిష్కరించే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

మామునూర్ ప్రభాతవార్త ఫిభ్రవరి 11: రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో కార్మిక భవణ నిర్మాణం చేపడుతామని అసెంబ్లీ సమావేశాల సాక్షిగా ప్రకటన చేసిన కేసిఆర్ చిత్ర పటానికి భవన నిర్మాన రంగాల కార్మిక సంఘాల నాయకులు రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎంజాల మల్లేశం, హన్మకొండ జిల్లా కమిటి అద్వర్యంలో శనివారం పాలాభిషేకం నిర్వహించారు. కార్మిక భాందవ్యుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజల పక్షపాతిగా నిరూపించు కున్నాడని అన్నారు. కార్మికులతో కలిసి అన్ని విధాలుగా సహాయ సహాకారాలు అందించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ ఛీప్‌విఫ్ దాస్యం వినయ్ బాస్కర్‌కు కార్మికుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. జిల్లాకో కార్మిక భవణాల నిర్మానం ప్రకటనతో తెంగాణ రాష్ట్రంలోని ప్రతి కార్మికుడు కెసిఆర్‌కు రుణపడి ఉంటాడని ఈ సందర్భంగా తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## పురుగుల మందు సేవించిన వ్యక్తి మృతి





తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త : మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో ఓ వ్యక్తిపై మహిళ దాడి చేయగా రైతు పొలంలో పురుగుల మందు సేవించిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన శనివారం ఉదయం చోటుచేసుకుంది. స్దానికులు చెప్పిన వివరాల ప్రకారం కొక్కిరేణి గ్రామానికి చెందిన గోవింద కౌసల్య అదే గ్రామానికి చెందిన పల్లెల చిరంజీవిపై కొక్కిరేణి గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఫిబ్రవరి 6వ తేదీన అందరు చూస్తుండగా చిరంజీవిపై కౌసల్య దాడి చేయగా మనస్దాపానికి గురైన చిరంజీవి పని చేసే రైతు పొలంలో పురుగుల మందు సేవించగా పక్కన గుర్తించిన రైతులు చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వం ఆస్పత్రిలో చేర్చారు. శనివారం ఉదయం పల్లెల చిరంజీవి మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. చిరంజీవి పై దాడి చేసిన భార్యభర్తలపై కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## లారీ, బైక్ డీ.... వ్యక్తి మృతి



ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త : . మండల పరిధిలోని బారుగూడెంలో లారీ బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. స్దానికులు తెలిపిన వివరాల మేరకు... బారుగూడెం గ్రామానికి చెందిన నాగండ్ల శ్రీనివాస్‌రావు (65) పని నిమిత్తం ఖమ్మం వెళ్ళి తిరిగి వస్తుండగా శ్రీ సీటీ సమీపంలో వరంగల్ వైపు నుంచి వస్తున్న లారీ ఓవర్ టేక్ చేస్తూ ఎదురుగా వస్తున్న శ్రీనివాసరావును బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీనివాస్‌రావు అక్కడికక్కడే మృతి చెందారు. ఇతనికి భార్య కుమారుడు కలరు.

## నరేష్ కుటుంబానికి ఆర్ధిక సాయం అందజేత



కామేపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: కామేపల్లి మండలం గోపాలపురం తండాకి చెందిన బానోత్ నరేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బోడేపూడి రాజన్న, సుమన్, యూత్ సభ్యులు నరేష్ దశదిన కర్మకు శనివారం హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతని తెలియజేసి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ వారి కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామని హామీ ఇవ్వటం జరిగింది.

## వీరయ్యను పరామర్శించిన పోతినేని, నున్నా



కామేపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: కామేపల్లి మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు సామినేని వీరయ్యను సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, గోపిలు శనివారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్దితిని వారు అడిగి తెలుసుకున్నారు.




## ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలి

**-ఈ నెల 13న హైద్రాబాద్, విజయవాడ జాతీయ రహదారి దిగ్బంధం**

**-ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల తిరుపతి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఎస్సీ రిజర్వేషన్, వర్గీకరణకు చట్టబద్దత కల్పించకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న తీవ్ర జాప్యానికి నిరసనగా ఈ నెల 13వ తేదీన ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టే జాతీయ రహదారి దిగ్బంధాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల తిరుపతి మాదిగ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని గంగోలు గ్రామంలో శనివారం ఎమ్మార్పీఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ .. బిజేపీ కేంద్రంలో అధికారంలోకి వస్తే 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక మాట మార్చిందని ఆయన దుయ్యబట్టారు. మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఈ నెల 13న హైద్రాబాద్, విజయవాడ జాతీయ రహదారి దిగ్బంధం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించుటకు పిలుపునిచ్చారని ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలంతా పాల్గొని మరో ఉద్యమానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెన్నం కృష్ణ, గద్దల రమేష్, పొడుతూరి సారయ్య, కొత్తపల్లి సరిత, వెంకటమ్మ, కొడుతూరి సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సమ్మక్క సారలమ్మల వాలీబాల్ టోర్నమెంట్ విజయవంతం చేయండి

**-కరపత్రాల ద్వారా ప్రచారం చేసిన ఏవీఎస్పీ డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఈ నెల 15,16,17 తేదీలలో చర్ల మండలంలోని నిర్వహించే శ్రీసమ్మక్క సారలమ్మ గ్రాండ్ ఓపెన్ వాలీబాల్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని ఏవీఎస్పీ డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర శనివారం దుమ్ముగూడెం మండలంలో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. కొర్సా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో చర్ల, దుమ్ముగూడెం మండలాల స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నారని మొదటి బహుమతిగా రూ.20116, రెండవ బహుమతిగా 15,116, మూడవ బహుమతి రూ.10,116లను విజేతలకు బహుమతుల దాత కొర్సా వెంకటేశ్వరరావు అందించనున్నారని, ఈ నెల 14వ తేదీలోపు టోర్నమెంట్‌లో పాల్గొని క్రీడాకారులు తమ టీం పేరులను నిర్వహణ కమిటీకి అందజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

**-హన్డ్రెడ్ బాల్ క్రికెట్ టోర్నీ విజేత సిసిఎ చర్ల**

చర్ల ప్రభాతవార్త:







క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని, ఏజెన్సీ ప్రాంతంలోని యువతలో అపారమైన క్రీడా నైపుణ్యం దాగి ఉందని, యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా తాము ఎంచుకున్న క్రీడల్లో ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సిఐ బొడ్డు అశోక్ అన్నారు. స్థానిక గడివికోట క్రీడా మైదానంలో గత ఇరవై రెండు రోజులు హన్డ్రెడ్ బాల్ అంతరాష్ట్ర మెగా క్రికెట్ టోర్నీ అంత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించారు. ఈ క్రీడల్లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచారు. శనివారం మెగా ఫైనల్ మ్యాచ్ చర్ల సిసిఏ పెదమునిలేరు జట్టు తలపడ్డాయి. తొలుత బ్యాటింగన చేపట్టిన పెదమునిలేరు జట్టు నిర్ణీత ఇరవై ఓవర్లతో 19.4 నాలుగు ఓవర్లలో 10 వికెట్ల నష్టానికి 122 పరుగులు సాధించి ఆలౌట్ కాగా 123 రన్స్ లక్ష్యంత బ్యాటింగ్ ప్రారంభించిన చర్ల సిసిఏ జట్టు నిర్ణత ఓవర్లలో 19.1 బాల్‌లో తొమ్మిది వికెట్ల నష్టానికి 123 పరుగులు సాధించి విజయాన్ని సాధించింది. చివరి మూడు ఓవర్లలో బాల్ బాల్‌కి ఉత్కంఠ భరితంగా సాగింది. చివరి ఓవర్‌లో ఐదు బాల్స్‌కి ఐదు రన్స్ కొట్టాల్సి ఉండగా తొలి బంతినే సిక్సర్‌గా మలిచి విజయాన్ని సాధించారు. ఫైనల్ విజేతగా నిలిచిన సిసిఏ టీమ్ రూ.60వేల నగదుతో పాటు షీల్డ్‌ను అందించారు. రన్నర్స్‌గా నిలిచిన పెదమునిలేరు టీమ్ రూ.30 వేల నగదుతో పాటు షీల్డ్‌ను అందజేసారు. ఈ టోర్నీకి ఐపిఎల్ ఢిల్లీ డేర్ డెవిల్స్ తరపున మ్యాచ్ ఆడిన అయ్యప్ప పాల్గొని ఫైనల్ మ్యాచ్ ఆడటం విశేషం. ఆయనను సిఐ అశోక్, పట్టణ ప్రముఖులు చీమలమర్రి మురళీ, ఎంపీపీ కోదండరామయ్య, కోనరాజు రాజా, శ్రీనివాసరెడ్డి, కొత్తపల్లి రామాంజనేయులు, ఉపసర్పంచ్ శిరిపురంపు శివ, దొడ్డి తాతారావు, దొడ్డా ప్రభుదాస్, రౌరు నరసింహారావు, సీనియర్ దొడ్డా ప్రభుదాస్, కోనూరు రుద్రకుమార్, పొనగంటి కృష్ణ తదితరులు అభినందించారు. క్రీడలు విజయవంతంగా ముగించడంతోపాటు ఈ టోర్నమెంట్ నిర్వాహణ కమిటీ సభ్యులు మణికుమార్ రమణ మూర్తి దోడిలను పలువురు అభినందించాచరు. ఈ క్రీడల నిర్వహణకు సహకరించిన గ్రామస్తులకు వివిధ రాజకీయ పార్టీల నాయకులకు పత్రికా విలేకర్లకు నిర్వాహణ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై బిఆర్ఎస్ నేతల విస్తృత ప్రచారం



బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

ప్రతి ఇంటికి తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాల తెలియజేసే కార్యక్రమంలో భాగంగా శనివారం భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షులు పినపాక శాసనసభ్యులు తెలంగాణ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు బూర్గంపహాడ్ జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత ఆదేశాలు మేరకు శనివారం బూర్గంపహాడ్ మండలం మేజర్ గ్రామపంచాయతీ సారపాక 192 పోలింగ్ బూత్‌లో సారపాక పట్టణ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లిన తెలంగాణ ప్రభుత్వ పథకాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కొనకంచి శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆరన అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి ఒక్క కుటుంబాన్ని ఆదుకుంటున్న సీఎం కేసీఆర్ అందులో భాగంగా దళిత బంధు, రైతు బంధు, కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ సీఎం సహాయ నిధి హృద్రాప్య వితంతు పింఛన్ ఇంకా అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన కేసీఆర్ దేశానికిక ఆదర్శం. సారపాక పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుపతి ఏసోబు, సారపాక పట్టణ యూత్ అధ్యక్షులు లక్ష్మీచైతన్యరెడ్డి, మండల నాయకులు చుక్కపల్లి బాలాజీ, యూత్ ప్రధాన కార్యదర్శి భూక్య చిరంజీవి, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వంగి సురేష్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సూదిపాక ఈశ్వరరావు, బిసి సెల్ సారపాక పట్టణ అధ్యక్షుడు వల్లెపు బొబ్బిలి, బిజ్జంకి కనకాచారి, మాల మహానాడు మండల అధ్యక్షుడు చెలికాని శివ, యూత్ నాయకులు భూక్య కృష్ణ, రాయల నరేంద్ర, భూక్య సురేష్, జీడిగుంట ఈశ్వరవు, గాడిద రాఘవులు, నాగ్ రవి, ఒర్సు సుబ్బారావు, దాసరి మోహన్‌రావు, ములకలపల్లి ప్రసాద్, శ్రీకాంత్, దార్ల ప్రేమ్‌కుమార్, భూక్య బద్రు, షేక్ అన్వర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంను మూడు పంచాయతీలుగా విభజన చేసే బిల్లును రద్దు చేయాలి

**-సిపిఐ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సంతకాల సేకరణ**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



భద్రాచలం గ్రామపంచాయతీని మూడు గ్రామపంచాయతీలుగా విభజన చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ పట్టణంలో ప్రజాభిప్రాయ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో సిపిఐ ఆధ్వర్యంలో ప్రారంభించారు. మొదటి సంతకాన్ని సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్‌కుమార్ సంతకం పెట్టి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భద్రాచలం పట్టణం ఇప్పటికే అన్ని రకాలుగా మోసపోయిందని పట్టణాన్ని మూడు ముక్కలు చేస్తూ ప్రభుత్వం బిల్లు ప్రవేశ పెట్టడం ద్వారా భద్రాచలం పట్టణంలో ప్రజలు గందరగోళానికి గురవుతున్నారని అన్నారు. పట్టణంలోని ప్రజల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోకుండా మూడు ముక్కలు చేయడం దారుణం అని అన్నారు. పరిపాలన సౌలభ్యం కోసమే పంచాయతీల విభజన అనే ప్రస్తావాన్ని అధికారులు గాని ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందని భద్రాచలం పట్టణం ఎటు చూసిన రెండు కిలో మీటర్ల పరిధిలో ఉందని పరిపాలన సౌలభ్యం అనే విషయం ఆశ్చర్యంగా ఉందని అన్నారు. ప్రసిద్ధిగాంచిన భద్రాచలం పుణ్యక్షేత్రాన్ని ప్రభుత్వాలు కంకణం కట్టుకుని ముక్కలు చెక్కలు చేస్తున్నాయని విమర్శించారు. భద్రాచలం పట్టణాన్ని మూడు గ్రామపంచాయతీలు చేయడం ద్వారా ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని, తక్షణమే బిల్లును రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరణ చేయాలని డిమాండ్ చేశారు. భద్రాద్రి అభివృద్ధి చెందాలంటే భద్రాచలానికి ఆనుకుని ఉన్న ఐదు గ్రామపంచాయతీ తెలంగాణకు ఇవ్వాల్సి న ఆవశ్యకత మరిచిపోయి ప్రభుత్వాలు కొత్త విధానాన్ని తెరపైకి తెచ్చి ప్రజలను గందరగోళపరచడం సరైన పద్ధతి కాదని సిపిఐ ఆధ్వర్యంలో పంచాయతీల విభజన బిల్లు ఉపసంహరించుకునేంతవరకు పోరాటం తప్పదని అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయించి భద్రాచలం పట్టణ అస్తిత్వాన్ని సిపిఐ కాపాడు తుందని అన్నారు. సిపిఐ నాయకులు బల్ల సాయి కుమార్, మారెడ్డి శివాజీ, లంకపల్లి విశ్వ నాథ్, గణేష్, కొలిపాక శివ, అందుర్తి వెంకట్, భైరు వరలక్ష్మి, హరీష్, ఫ్రాన్సిస్, గోసుల శ్రీనివాస్, కలగర ప్రదీప్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో జాతీయ మెగాలోక్ అదాలత్ విజయవంతం

## 1115 కేసులు పరిష్కారం

మధిర, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త) : మధిర కోర్టు పరిధిలోని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జీ అదనపు జూనియర్ సివిల్ జడ్జీ కోర్టులలో జరిగిన మెగా లోక్ అదాలత్‌లో భాగంగా 1115 కేసులు పరిష్కారమైయ్యాయి. మధిర ప్రధాన జూనియర్ సివిల్ కోర్టులో క్రిమినల్ కేసులు, ఎక్సైజ్ కేసులు, ట్రాఫిక్ కేసులు అన్ని కలిపి 577 క్రిమినల్ కేసులు పరిష్కారం కాగా అందుకు జరిమానాగా రూ. 10,19,950లు విధించడమైనది. అదే విధంగా అదనపు జూనియర్ సివిల్ జడ్జీ కోర్టులో 538 క్రిమినల్ కేసులు పరిష్కారంలో భాగంగా రూ. 2,35,450లు జరిమానా విధించడమైనది.



అంతే కాకుండా బ్యాంకు అదాలత్ ద్వారా 37కేసులు, 9 సివిల్ కేసులు కూడా పరిష్కారం అయ్యాయి. ఈ సందర్భంగా లోక్ అదాలత్ విజయవంతం అనంతరం జడ్జీ డి ధీరజ్‌కుమార్ మాట్లాడుతూ.... లోక్ అదాలత్ లో పెద్దఎత్తున కేసులు పరిష్కారం చేసినందుకు న్యాయవాదులకు పోలీస్ శాఖలో సహకరించిన అందరికి న్యాయమూర్తి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బోజెడ్ల పుల్లారావుతో పాటు సీనియర్ న్యాయవాదులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి కోటేశ్వరరావు, డి జగన్మోహన్‌రావు, సీహెచ్ గోపాల్, సీహెచ్ రామరాజు, డి సుబ్రహ్మణ్యం, జి శ్రీనివాస్‌లతో పాటు మధిర పట్టణ సిఐ ఓ మురళి, అన్ని పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన ఎస్‌హెచ్‌వోలు, ఏపీపీలు నాగలక్ష్మీ, భద్రయ్యలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జడ్జీ ధీరజ్‌కుమార్ ఆధ్వర్యంలో హాజరైన పులిహోర పంపిణీ నిర్వహించారు.

# 33శాతం రిజర్వేషన్ల సాధనకు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

-ఐద్వా మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ పిలుపు- మధిరలో ప్రారంభమైన డివైఎఫ్ఐ రాష్ట్ర యంగ్ ఉమెన్ కన్వెన్షన్

మధిర, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త) : చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందిందని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా మధిరలోని వర్తక సంఘం కళ్యాణ మండపంలో ప్రారంభమైన డీవైఎఫ్ఐ యంగ్ ఉమెన్ రాష్ట్ర కన్వెన్షన్‌లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన మహిళా ప్రతినిధులు పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మల్లు లక్ష్మీ మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం బీజేపీ పార్టీకి ప్రభుత్వానికి పూర్తి మెజార్టీ ఉన్నప్పటికి మహిళలకు రిజర్వేషన్లను కల్పించడంలో ప్రధాని నరేంద్రమోడీ వైఫల్యం చెందారని విమర్శించారు. మహిళల సాధికారత పట్ల పెద్ద ఎత్తున ప్రకటనలు చేస్తున్న ప్రధాని మోడీ బీజేపీ నేతలు మహిళా రిజర్వేషన్ల విషయంలో ఎందుకు వెనకడుగు




వేస్తున్నారని ప్రశ్నించారు. చట్టసభల్లో రిజర్వేషన్ల సాధనకై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని మల్లు లక్ష్మీ పిలుపునిచ్చారు. దేశంలో మోడీ, బీజేపీ ఫాసిస్టు పాలనలో యువతులు, మహిళల హక్కులను హరించారని, బీజేపీ పాలిత రాష్ట్రాలలో అమ్మాయిలపై, మహిళలపై అత్యాచారాలు విపరీతంగా పెరిగిపోయాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. యువతులు, మహిళల రక్షణకు బీజేపీ, మోడీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయడంలో విఫలం చెందారని ఆమె పేర్కొన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టులను విస్తృతంగా ఏర్పాటు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం మరో ముఖ్య అతిథిగా ఇంటర్మీడియట్ బోర్ మాజీ సభ్యులు విద్యావేత్త కర్నాటి రాంమోహన్‌రావు మాట్లాడుతూ... యువతులు, మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, వారి సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కోట రమేష్ అనిగంటి వెంకటేష్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మద్దాల ప్రభాకర్, షేక్ బషీరుద్దీన్, డీవైఎఫ్ఐ యంగ్ ఉమెన్ రాష్ట్ర నాయకులు పఠాన్ రోష్నిఖాన్, శృతి, ఉష, మానస, మౌనిక, శ్రీలక్ష్మీ, స్వప్న, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వడ్రణపు మధు, డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్, జిల్లా నాయకులు వీరబాబు, నరేష్, శ్రీను, విజయ్, సైదులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధినేత ఆదేశిస్తే మధిర నుండి పోటీ చేస్తా

- పార్టీ ఫౌండర్ సభ్యునిగా ఉన్న నేను చివరి వరకు గులాబీ నీడనే ఉంటా...
- 22ఏళ్ళుగా ఏ పదవి లేకున్నా కార్యకర్తగానే పార్టీ ఆదేశాల మేరకు పని చేస్తున్నా...
- టీఆర్ఎస్ పార్టీ ఫౌండర్ సభ్యుడు బొమ్మెర రామ్మూర్తి

మధిర, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త) : టీఆర్ఎస్ పార్టీ ఉద్యమ పునాదుల నుండి నేటి వరకు పార్టీ కార్యకర్తగానే పనిచేస్తున్నానని తనను అధినేత ఆశీర్వదిస్తే మధిర నుండి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని టీఆర్ఎస్ (బీఆర్ఎస్) పార్టీ ఫౌండర్ సభ్యులు బొమ్మెర రామ్మూర్తి శనివారం పేర్కొన్నారు. మధిరలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... గులాబీ జెండా నీడన రాజకీయాన్ని ప్రారంభించిన తాను ఉద్యమ నేత సీఎం కేసీఆర్ అడుగుజాడల్లో పనిచేశానని, ఇప్పుడు... ఎప్పుడూ తాను గులాబీ జెండా నీడనే ఉంటానన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన మధిర నియోజకవర్గంలో బాగుటాను ఎగురవేసి తన పాత్రను నిర్వహించానని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు తనకు ఓ ప్రత్యేకమైన గుర్తింపుని ఇచ్చారని, అది ఎప్పుడు కొనసాగుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. తొలి నుంచి పార్టీలో అందరు పెద్దల ఆశీర్వాదాలు తనకు ఉన్నాయని, తనకు జరిగిన అన్యాయంపై అధినేత దృష్టిలో కూడా ఉన్నదని అన్నారు. తన



ఆశయ లక్ష్యం ఎమ్మెల్యేగా పోటీ చేయడం మధిరలో గులాబి జెండాను ఎగురవేయడమేనని తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తూ కొనసాగుతున్న వారికి తప్పనిసరిగా సముచిత గౌరవం దక్కుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసిన బొమ్మెర ఆ కోణంలోనే తాను మధిరపై తొలి నుండి దృష్టి సారించానని తెలిపారు. పార్టీ మహాసముద్రం లాంటిదని కొన్ని సందర్భాల్లో ఒడిదుడుకులు తప్పవని తెలిపిన ఆయన పార్టీలో ముఖ్య నేతలుగా ఉన్నవారు పార్టీని వీడెందుకు సిద్ధమవడం బాధాకరమని, వారిని నిలువరించే శక్తి తనకు లేదని పరోక్షంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఉదహరిస్తూ పేర్కొన్నారు. మధిరలో ఉంటూ పార్టీ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకు ప్రచారానికి తాను ఎప్పుడూ వెనకడుగు వేయలేదని, ఇదే ఒరవడిని కొనసాగిస్తానని తెలిపారు. పార్టీలో పదవుల కంటే ఫౌండర్ సభ్యునిగా తనకంటూ బాధ్యతాయుతమైన పాత్ర గౌరవం ఉన్నదని తెలిపారు. పార్టీ ఆదేశిస్తే పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలవాలన్న లక్ష్యం తనకు ఉన్నదని, అయితే అధినేత నిర్ణయానుసారం తనకు అవకాశం ఇవ్వకున్నా ఈ ప్రాంతంలో అభ్యర్థిగా పోటీ చేసే వ్యక్తి గెలుపుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. తనపై పార్టీ పై వస్తున్న ప్రచారాలని ఖండించిన ఆయన ప్రయాణం తుది వరకు టీఆర్ఎస్ పార్టీతోనే అధినేత కేసీఆర్ నీడలోనే అని మరోమారు పునరుద్ఘాటించారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని నియోజకవర్గం జర్నలిస్టులు ఉద్యమ విజయంతానికి ఎనలేని కృషి చేశారని , ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గంలోని వర్కింగ్ జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని రామ్మూర్తి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బొబ్బిళ్ళపాటి బాబురావు, మర్లపాడు సహకార సంఘం వైస్ చైర్మన్ తాటి సురేష్, దొర్నాల దినకర్‌బాబు, మీనుగు వెంకటేశ్వర్లు, దంత వైద్యులు లక్ష్మీ, ప్రకాష్ పాల్గొన్నారు.




## రాష్ట్ర ప్రభుత్వం రేషన్ బియ్యం ఇవ్వాలి

ఆలేరు, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త): ప్రజా పంపిణీ వ్యవస్థలో తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఇవ్వాల్సిన రేషన్ బియ్యాన్ని ఇవ్వడం లేదని బీజేపీ సీనియర్ నాయకులు బందెల సుభాష్ అన్నారు. శనివారం పలు చౌక దుకాణాలు సందర్శించి పలు సమస్యలు తెలుసుకుని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత సంవత్సరం కరోనా సమయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ పేదలకు ఉచితంగా బియ్యం అందించింది అందరికీ విదితమేనని ఈ సంవత్సరం కూడా జనవరి నుండి డిసెంబర్ వరకు తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి పౌరునికి ఐదు కిలోల చొప్పున ఏడాది పాటు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని ఇది ప్రధాని మోడీ ఘనత అని అందుకు భిన్నంగా తెలంగాణ కేసీఆర్ ప్రభుత్వం కరోనా సమయంలో ఇచ్చామని గత రెండు నెలలుగా ప్రతి ఒక్కరికి చొప్పున ఇవ్వాల్సిన బియ్యాన్ని ఇవ్వకుండా పేద ప్రజలు ఆకలితో అలమటించేల వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పేదలకు రావలసిన బియ్యాన్ని పంపిణీ చేయాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు తప్పవని హెచ్చరించారు.

## టీబీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేసిన ఎంపీ పార్థసారధిరెడ్డి

సత్తుపల్లి, (ప్రభాతవార్త):




ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లిలో టీబీ వ్యాధిగ్రస్తులకు స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధిరెడ్డి శనివారం టీబీవ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో పార్థసారధి మాట్లాడుతూ .. 2025 కల్లా దేశంలో టీబీ వ్యాధి లేకుండా చేస్తామని, ప్రధాని ఇచ్చిన పిలుపుమేరకు తమ హెట్రో సంస్థ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో టీబీ వ్యాధి గ్రస్తులకు మూడేండ్ల పాటు కోటిన్నర రూపాయల విలువ గలిగిన న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేస్తానని ఈ సందర్భంగా ఎంపీ పార్థసారధిరెడ్డి టీబీ వ్యాధిగ్రస్తులకు హామీ ఇచ్చారు.

హెట్రో సంస్థ ద్వారా టీబీ వ్యాధిగ్రస్తులకు అండగా నిలుస్తున్న రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధిరెడ్డికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ హాస్పిటల్స్ అభివృద్ధికి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్లు కేటాయించిందని, వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు సమర్థవంతంగా నడుపుతున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆయన సేవలను కొనియాడారు. తల్లాడ చెందిన ముగ్గురు టీబీ వ్యాధి గ్రస్తులైన చిన్నారులకు పూర్తి విద్యకు కావాల్సిన సహాయ సహకారాలను తమ సంస్థ ద్వారా అందిస్తామని రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధిరెడ్డి ఈ సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోసంపూడి మహేష్, జిల్లా గ్రంధాలయ సంస్థ కొత్తూరి ఉమామహేశ్వరరావు, ఖమ్మం డిఎం అండ్ హెచ్‌వో మాలతి, సత్తుపల్లి ఏరియా సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, ఎంపీపీ దొడ్డ హైమావతి శంకర్‌రావు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కే రఫీ, మల్లూరి అంకంరాజు, మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వల్లపునేని పవన్, కౌన్సిలర్లు షేక్ ఛాంద్‌పాషా, వీరపనేని రాధికాబాబీ, ఎంపీపీ పగట్ల వెంకటేశ్వర్‌రావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.




## రాజీ మార్గమే రాజమార్గం

**పరకాల ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి షాలినిలింగం**

*పరకాల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*



కక్షలు, కార్పణ్యాలకు వెళ్లకుండా రాజీమార్గంలో వెళ్లి రాజమార్గాన్ని అనుసరించాలని పరకాల జూనియర్ సివిల్ జడ్జి షాలిని లింగం సూచించారు. శనివారం పరకాల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా 210 కేసులను పరిష్కరించారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ చిన్న పొరపాటు క్షణికావేశం కారణంగా గొడవలు, మనస్పర్థలు పెట్టుకొని కేసులు దాక వెళ్లి కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని వృథా చేసుకోవడమే కాకుండా, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. చిన్న చిన్న నేరాలు, దొంగతనాలు, చేసిన వారు తమ తప్పు తెలుసుకునేలోగా ఏళ్ల తరబడి కాలయాపన జరిగిపోతుందని గుర్తు చేశారు. భార్యభర్తలు, కుటుంబ సభ్యులు, బంధువులు తమ చుట్టూ తిరుగుతున్నారని వీటిని పెద్దల సమక్షంలో రాజీచేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేరుగు శ్రీనివాస్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మధిర, ఏజీపీ పెండల భద్రయ్య, లోక్ ఆదాలత్ సభ్యుడు వెంకటరమణ, న్యాయవాదులు ఒంటేరు రాజమౌళి, బందెల స్వామి, దొగ్గెల రమేష్, వేణు, శ్రావణ్‌కుమార్, శంకర్, సురేష్‌కార్తిక్, ప్రవీణ్, డివిజన్‌లోని సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది బ్యాంకు అధికారులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## మసులుతున్న పరకాల రాజకీయం!

**అంతర్గత వ్యూహాలు... సెగ్మెంట్‌లో షురూ!**

**మారనున్న సమీకరణాలు**

*పరకాల- ప్రభాతవార్త*

ఏ నిమిషానికి ఏమి జరుగునో ఎవరు ఊహించెదరు అన్న చందంగా రాజకీయ చందరంగం పరకాలలో పావులు కదుపుతోంది. ఈ రోజు ఓ పార్టీ... రేపో పార్టీ అన్న రీతిలో పరకాలలో రాజకీయం రాజుకుంటుంది. పరకాల సెగ్మెంట్‌లో అంతర్గత వ్యూహాలు చాలా బలంగా పనిచేస్తున్నాయనేది స్పష్టం అవుతోంది. సామదాన దండోపాయాలు ఈ రాజకీయ చదరంగంలో వ్యూహాత్మకంగా కదులుతున్నాయని విశదమవుతున్నది. ఇప్పటి వరకు కొత్తగా ఏర్పడి ప్రాంతీయ పార్టీలు రెండు పర్యాయాల కన్నా మించి అధికారం చలాయించలేదని రాజకీయ అనుభవజ్ఞులు చెబుతున్నారు. ప్రస్తుతం ఒక ప్రధాన పార్టీకి చెందిన గాలి మాత్రమే తీవ్రంగా వీస్తోందని అంటున్నారు. ఆ సుడిగాలిలో అసంతృప్తి నాయయకులను ఆయా పార్టీల అనుయాయులను కలుపుకొని ఒడ్డుకు చేర్చుకునేలా ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఆ ప్రధాన పార్టీ అధికార పార్టీ పరాజయమే లక్ష్యంగా పెట్టుకొని తనదైన రీతిలో పావులు కదుపుతూ రాజకీయ చదరంగం ఆటకు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే ఆ ప్రధాన పార్టీలో చేరిన నాయకులు పార్టీకి విజయం చేకూర్చాలని నిరంతరంగా ఆలోచిస్తున్నట్లు విశదమవుతోది. అధికార పార్టీని రాభోయే ఎన్నికల్లో ఉనికి లేకుండా చేయాలని ఆ ప్రధాన పార్టీ నేతలు ఛాలెంజింగ్‌గా తీసుకుంటున్నారు. ఒక్క గాలివానకు కుప్పకూలిన సామెతగా అధికార పార్టీని కూల్చివేయడమే ద్యేయంగా నిరంతరంగా శ్రమిస్తూ తమ ప్రాధాన్యతను సాక్షాత్కరించుకుంటున్నారు. ఆ నేతలకు ఆ పార్టీ అనుచరణ గుణం కూడా సంపూర్ణ సహకారం అందిస్తోందని ఆ పార్టీ వర్గీయులు చెబుతున్నారు. కాగా రాభోయే రాష్ట్ర సార్వత్రిక ఎన్నికలు రసవత్తరంగా మారే పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఓటరు మహాశయ ఫారా హుషార్..!

## సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలి-సిపిఐ

*ఆళ్లపల్లి ప్రభాతవార్త:*

జిల్లాలో 2,92,000 ఎకరాలకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా అన్నారు. మండలంలోని శనివారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో ముఖ్యమంత్రి సాగులో ఉన్న ప్రతి రైతుకు పట్టాలు ఇవ్వాని వారు అన్నారు. సాగు చేసే భూముల్ల గిరిజనులతో పాటు గిరిజనేతరులు కూడా సాగు భూములలో ఉన్నారని, ముఖ్యమంత్రి కూడా గిరిజనేతరులకు పోడు హక్కు పట్టాలు ఇస్తామని, వారికి కూడా పోడు పట్టాలు ఇవ్వాలని, గిరిజనులతో పాటు గిరిజన నేతలను



కూడా ఏజెన్సీ లో సమాన హక్కులు కల్పించాలని వారు అన్నారు. ఫారెస్ట్ అధికారులు రహదారలకు అనుమతి ఇవ్వాలని తెలంగాణలో ప్రతి మండలానికి డబుల్ రోడ్డు ఉన్నదని, జిల్లా నుండి మండల కేంద్రానికి 40 కీలోమీటర్ల వరకు సింగిలన రోడ్డు ఉన్నదని ఆ రోడ్డు కూడా పూర్తిగా గుంటలమమైందని తక్షణమే డబల్ రోడ్డును మంజూరు చేయాలని వారు అన్నారు. ఏజెన్సీ లో రైతులకు వ్యవసాయం సాగు చేసుకోవాలంటే త్రీఫేస్ విద్యుత్త్ లైను రైతులకు అవసరం కానీ ఏజెన్సీ గ్రామాలకు త్రీఫేస్ విద్యుత్త్ లైను వెళ్లాలంటే ఆ గ్రామాలకు రహదారులకు ఫారెస్ట్ అధికారులకు అనుమతి ఇవ్వాలని వారు అన్నారు. మండల కో ఆప్షన్ సభ్యులు రహీం, మండల సహాయ కార్యదర్శి నరేడ్ల రాంబాబు, వార్డు సభ్యులు సురేందర్, మెస్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి

**తెలంగాణలో మహిళలు**

**ఆర్ధికంగా రాణించారు**

**అసెంబ్లీలో పలు అంశాలపై**

**ప్రసంగించిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

*పరకాల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి కేసిఆర్ సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని భారతదేశంలోనే ఎక్కడలేని విధంగా మరి ఎవరు ఊహించని విధంగా పల్లెలు బాగుపరచడమే కాకుండా ఒక వైపు సంక్షేమం ఒక వైపు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ తెలంగాణ రాష్ట్రానికి ఆర్థికంగా తీసుకోవడం జరుగుతుందనీ పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి తెలిపారు. శనివారం అసెంబ్లీలో పలు అంశాలపై ప్రస్థావించారు. గ్రామాల్లో అభివృద్ధి చెందాలంటే గ్రామ వ్యవస్థను బాగుపడాలనే ఉద్దేశంతో గ్రామ జ్యోతి



కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి తొలుత పరకాల నియోజకవర్గంలోని గంగాదేవిపల్లి గ్రామాన్ని ఎంచుకోవడం పట్ల కేసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో పల్లెప్రగతి కార్యక్రమంలో చేపట్టిన పనులు గ్రామాల స్వరూపమే మారిపోయిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పంచాయతీల్లో పారిశుద్య్ర కార్మికులంటే (సఫాయి కర్మచారుల) చులకన భావన ఉండేదని, నేడు స్వరాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు ముఖ్యమంత్రి కేసిఆర్ వారి వేతనాలను పెంచారన్నారు. గ్రామాలల్లో కుల సంఘాల భవనాలను మంజూరు చేయాలని, ఆర్థికంగా ఎదుగుతున్న మహిళలకు వెంటనే వారు సమావేశాలు ఏర్పాటుకు మహిళా భవనాలను కూడా వెంటనే మంజూరు చేయాలన్నారు. సంగెం మండల కేంద్రంలో ఉన్న రెండు మూడు అనుబంధ గ్రామాలను కూడా గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కుల సంఘాలకు పలు జీవనోపాధి కల్పిస్తున్న సీఎం కేసిఆర్‌కి అన్ని వర్గాల ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు. గ్రామాల్లో ప్రభ్యత్వం కోసం పనిచేస్తున్న ఐకెపి, వీవోలు, ఆశాలు, ఆయాలను ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రతా సరైన వేతనాల సమస్యలు పరిష్కరించాలన్నారు. తెలంగాణలో జరుగుతన్న అభివృద్ధిని చూసి ఓర్వలేని తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రతిపక్ష నాయకులకు ప్రజలు సరైన రీతిలో బుద్ధి చెప్తరన్నారు. కాళేశ్వరం జలాలలో ప్రతి గ్రామాల్లో మూడు పంటలు పండటంతో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు.

## ప్రజారంజక పాలన అందిస్తున్న మోదీ

**అన్నీ వర్గాల ప్రజలను మోసం**

**చేస్తున్న బీఆర్ఎస్**

**మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి**

*పరకాల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*

దేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రజారంజకంగా పరిపాలన కొనసాగిస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. శనివారం రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆదేశానుసారం ప్రజాగోస బిజెపి భరోసా స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్ 36, 37, 45 దామెర చెరువు, పోచమ్మ గుడి శక్తి కేంద్రం పద్మశాలి భవనం సెంటర్‌లో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సంఘ పురుషోత్తం, అధ్యక్షతన ముఖ్య అతిథిగా పాలేరు పాలక్ పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి హాజరై మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రెండవసారి సుపరిపాలన దిగ్విజయంగా కొనసాగుతుందన్నారు. దేశంలో ఇల్లు లేని పేద ప్రజలకు ఇల్లు నిర్మించి ఇచ్చే ప్రధానమంత్రి ఆవాస్ యోజన లాంటి ఎన్నో పథకాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. స్థానిక సంస్థలలో కేవలం కేంద్రం ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అన్నారు. గ్రామాలలో ఎల్ఈడీ లైట్లు, సీసీ రోడ్లు, రైతు వేదికలు, వైకుంఠదామము లాంటి అభివృద్ధి పనులు కేంద్ర నిధులతోనే ఏర్పడుతున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో బిజెపి పార్టీ గల్లి నుండి ఢిల్లీ వరకు పోరాటం చేసి కీలక పాత్ర పోషించిందన్నారు. పార్లమెంటులో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు బిల్లుకు అనుకూలంగా బిజెపి ఓటు వేసినందుకే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఒకప్పుడు ఎరువుల బస్తాల కోసం రైతులు చెప్పులు, పాస్ పుస్తకాలు పెట్టి ఎదురుచూసేవారన్నారు. రైతులకు ఎరువుల బాధ తీర్చేందుకు మూతబడ్డ రామగుండం ఎరువుల కర్మాగారాన్ని 6300 కోట్ల రూపాయలతో ప్రధానమంత్రి పునర్ ప్రారంభించారన్నారు. అనంతరం డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి మాట్లాడుతూ కరోనా సమయంలో దేశ ప్రజలందరికీ ఉచిత వ్యాక్సిన్ ఇచ్చి ప్రాణాపాయ స్థితి నుండి కాపాడిన ఘనత మన ప్రధానిదన్నారు రాష్ట్రంలో అవినీతి పాలన ల్యాండ్ మాఫియా, సాండ్ మాఫియా, గ్రానైట్ మాఫియా, లిక్కర్ మాఫియా లాంటి అన్నిట్లో ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబంతో పాటు సహ మంత్రులు, ఎమ్మెల్యేలు టిఆర్ఎస్ నాయకులు ప్రమేయం ఉందన్నారు. హుస్నాబాద్ అసెంబ్లీ పాలక డాక్టర్ సింరగి సంతోష్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గర్భిణీ స్త్రీలకు 6వేల కేసిఆర్ కిట్లు, 6వేలు కలిపి 12వేల రూపాయలు ఇస్తుంటే టిఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్నామంటూ ప్రతికలో కిట్లపై ప్రకటన చేయడం హాస్యాప్పదమన్నారు. బడుగు బలహీణ వర్గాలకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఉచితంగా ఒక్కొక్కరికి ఐదు కిలోల బియ్యం అందిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం తామే ఇస్తున్నట్లు వ్యవహరిస్తుందన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంత్‌లాల్, కార్యదర్శి ఎర్రం రామన్న, మండల ఇంచార్జి మేకల రాజవీరు, పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, కౌన్సిలర్లు కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణచారి, ఉపాధ్యక్షులు మిడిదొడ్డి నరేష్, బూత్ అధ్యక్షులు దాసరి వెంకటేశ్వర్లు, ముత్యాల దేవేందర్, సంఘ నరేష్, మాజీ సర్పంచ్ సిరంగి సతీష్, మామిళ్ల సారంగపాణి, ధర్నా నారాయణదాసు, ఆకుల రాంబాబు, దుబాసి వెంకటస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, ఆకుల శ్రీధర్, పిట్ట కిషోర్, బండి మధు, మహిళా నాయకురాలు అయిత పద్మ, భూలక్ష్మి, మంద రమేశ్వర్, అల్లె నరేష్, రాము, చెరుకు సునీల్, మంతెన సంతోష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సదస్సును విజయవంతం చేయండి

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 11 - ప్రభాతవార్త:*

ఈ నెల 26వ తేదీన కొత్తగూడెం క్లబ్‌లో జరగనున్న ఆరోగ్య సదస్సును విజయవంతం చేయాలని ప్రకృతి ఆశ్రమం సలహాదారు, డిగ్రీ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. శనివారం సాయంత్రం స్వర్ణభారతి పాఠశాలలో ఏర్పాటు చేసిన సదస్సు నిర్వహణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో స్వయం ప్రతిబంధక వ్యాధులతో పాటు, తాగే నీరు, తీసుకునే ఆహారం, పీల్చే గాలి, వాతావరణం కాలుష్యం, కెమికల్ ఫుడ్ పొల్యూషన్ ద్వారా వచ్చే వ్యాధులపైనా, పోస్ట్ కోవిడ్ సమస్యల పైనా, సంబంధిత శాఖల వైద్యులు పాలొనగని అవగాహనను కల్పిస్తారని ఆయన వెల్లడించారు.



హైదరాబాద్, మహబూబ్‌నగర్, వరంగల్, విజయవాడ, గుంటూరులకు చెందిన అల్లోపతి, ఆల్టర్నేటీవ్ వైద్య విధానాలకు సంబంధించిన సీనియర్ వైద్యులు, ప్రొఫెసర్‌లు, ప్రిన్సిపాల్స్ పాల్గొని సభ్యులకు ఆరోగ్యంపైన అవగాహనను కల్పిస్తారన్నారు. ఈస మావేశంలో మొక్కల వెంకటయ్య, కేహెచ్ ప్రసాద్, సుగుణారావు, శైలజ, శంకర్, శ్రీదేవి, ఏకస్వామిలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన టీసీసీ పరీక్షలు

### - తనిఖీ చేసిన డీఈవో ఎన్ఎస్ఎస్ ప్రసాద్

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 11 - ప్రభాతవార్త:*



టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు (టీసీసీ)కు సంబంధించి లోయర్, హైయర్ డ్రాయింగ్, టైలరింగ్ ఎంబ్రాయిడింగ్ పరీక్షలు ఫిబ్రవరి 11 నుంచి 14వ తేదీ వరకు జరుగుతాయని డీఈవో ఎన్ఎస్ఎస్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, మద్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు జిల్లా కేంద్రంలో మూడు పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు జరిగాయి. ఉదయం పూట పరీక్షలో మొత్తం 403 మందికి గాను 173 మంది పరీక్ష రాయగా, 230 మంది గైర్హాజరయ్యారు. సాయంత్రం పరీక్షకు 403 మందికి గాను 171 మంది హాజరుకాగా, 232 మంది గైర్హాజరయ్యారు.

## జిల్లాలో ఎనిమిది ఎస్సైల బదిలీలు

*కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 11 - ప్రభాతవార్త:*

జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న 8 మంది ఎస్సైలను బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఏడూళ్లబయ్యారం పీఎస్‌లో పనిచేస్తున్న ఎస్సై పీవీఆర్ సూరిని చర్ల పోలీస్ స్టేషన్‌కు, అశ్వాపురం పీఎస్‌లో పనిచేస్తున్న ఎస్సై పటాన్ నాగుల్ మీరాఖాన్‌ను ఏడూళ్లబయ్యారంకు బదిలీ చేశారు. ములకలపల్లి ఎస్సై బి.సురేష్‌ని అశ్వాపురం పీఎస్‌కు బదిలీ చేశారు. దమ్మపేట ఎస్సై బి.కిషోర్‌రెడ్డిని ములకలపల్లికి బదిలీ చేశారు. కొత్తగూడెం వన్‌టౌన్ ఎస్సై షాహీన ను అన్నపురెడ్డిపల్లికి, అన్నపురెడ్డిపల్లి ఎస్సై విజయను కొత్తగూడెం వన్‌టౌన్‌కు బదిలీపై నియమించారు. కొమరారం ఎస్సై రమణారెడ్డిని టేకులపల్లికి బదిలీ చేశారు. టేకులపల్లి ఎస్సై బి.శ్రీనును బూర్గంపాడుకు బదిలీ చేశారు.

## హాజ్ యాత్రకు ధరఖాస్తులు చేసుకోండి

*కొత్తగూడెం, ఫిబ్రవరి 11 - ప్రభాతవార్త:*



2023లో పవిత్ర హాజ్ యాత్రకు వెళ్లే ముస్లింలు తమ వివరాలను ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తుదారులు తమ పాస్‌పోర్ట్ ఫోటో, ఇండియన్ ఇంటర్నేషనల్ పాస్‌పోర్ట్, ఆధార్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్, కోవిడ్ 19 టెస్టు సర్టిఫికెట్ తీసుకొని వెబ్‌సైట్‌లో వచ్చేనెల 10వ తేదీలోపు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ముస్లింలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కొత్తగూడెంలో కూడా పాదయాత్ర చేస్తాం

### - ఎడవల్లికి మాటిచ్చిన రేవంత్‌రెడ్డి

*కొత్తగూడెం, ఫిబ్రవరి 11 - ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో కూడా పాదయాత్ర చేస్తానని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం ఇల్లెందులో జరిగిన హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా రేవంత్‌రెడ్డిని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించారు. సన్మానించారు. కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ కంచుకోట అని, ప్రజలు మీ రాక కోసం ఎదురుచూస్తున్నారని విన్నవించగా, తప్పకుండా పాదయాత్ర చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, నూకల రంగారావు, ఆంతోటి పాల్, పల్లపు వెంకటేశ్వర్లు, చారీ, బద్ది కిషోర్, పైడిపల్లి మనోహర్, బత్తుల వెంకటేశ్వరరావు, సారంగపాణి, వేమారెడ్డి, ఫైజుద్దీన్, చంద్రగిరి సత్యనారాయణ, పైలేటి వెంకటేశ్వర్లు, కొండా వెంకన్న గౌడ్, జకునకల శ్రీనివాస్, భూక్యా శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల్లో దివ్యాంగ జర్నలిస్టులకు ఐదుశాతం ఖచ్చితంగా అమలు చేయాలి



*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 11 - ప్రభాతవార్త:*

పత్రికా రంగంలో పనిచేస్తున్న దివ్యాంగ జర్నలిస్టులకు సంక్షేమ పథకాల్లో ఖచ్చితంగా ఐదుశాతం అమలు చేయాలని టీవీపీఎస్ అధ్యక్షుడు గుండపనేని సతీష్ అన్నారు. శనివారం కొత్తగూడెంలో జరుగుతున్న జర్నలిస్టుల శిక్షణా తరగతులకు హాజరైన ప్రెస్‌అకాడమీ చైర్మన్ అల్లం నారాయణను ఘనంగా పుష్పగుచ్చాన్ని అందించి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాసరావు, డీపీఆర్‌వో శ్రీనివాస్, సున్నం కరుణాకర్, రవీందర్, తారక్‌లు పాల్గొన్నారు.




## పండిత్ దీన్‌దయాళ్ వర్ధంతి

*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 11 - ప్రభాతవార్త:*



మండలంలోని అశోక్‌నగర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాళ్ వర్ధంతిని నిర్వహించారు. బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాలోత్ గాంధీ, కిరణ్, రఘు, సమ్మక్క, వరలక్ష్మీ, రమణమ్మ, రమాదేవి, సుజాత పాల్గొన్నారు.

## ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల సమస్యలపై వినతి

*కొత్తగూడెం, ఫిబ్రవరి 11 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం కార్పోరేట్ ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని బీఎంఎస్ నాయకులు కోరారు. శనివారం డైరెక్టర్ (పా) బలరాంను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాధవ్ నాయక్, టీఎస్ పవన్‌కుమార్, ఎం.ప్రభాకర్‌రావు, మొగిలిపాక రవి, ఉట్ల గణేష్, క్రాంతి కుమార్, రామారావులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బందికి ప్లేడేలు కల్పించాలి

*కొత్తగూడెం, ఫిబ్రవరి 11 - ప్రభాతవార్త:*

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ రుద్రంపూర్ డిస్పెన్సరీలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది అందరూ కలిసి తమకు ప్లేడేలు కల్పించాలని యాజమాన్యంతో మాట్లాడాలని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండఈ రజాక్‌ను కలిసి వినతి పత్రం అందించారు. అత్యవసర సర్వీసుల విభాగాల్లో ముఖ్యమైన వైద్య విభాగంలో పనిచేస్తున్న తమకు ప్లేడేలు కల్పించకపోవడం శోచనీయమని, కొత్తగూడెం మెయిన్ ఆస్పత్రిలో పనిచేస్తున్న వారికి, సత్తుపల్లి డిస్పెన్సరీలో పనిచేస్తున్న వారికి ప్లేడేలు కల్పించి తమకు వివక్షత చూపడం ఏంటని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది గోవర్ధన్, కృపామణి, పీవీ భద్రం, హరినాథ్, నవీన్, ముకానతర్ అహ్మద్, రమేష్, విజయలక్ష్మి, నస్రీన్, సుల్తానా, యాదమ్మ, నరసింహా, కవిరాజు, రమేష్, రెహమాన్ పాల్గొన్నారు.



# పాత్రికేయుల సంక్షేమానికి రూ.వంద కోట్లు

- ఇప్పటి వరకు రూ.42 కోట్లు మంజూరు
- కరోనా కష్టకాలంలో 5 వేల మంది విలేఖరులకు రూ.17 కోట్ల సాయం
- కొత్తగూడెంలో 15 ఎకరాల్లో విలేఖరులకు ఇళ్ల స్థలాలు
- పాత్రికేయుల శిక్షణ, సంక్షేమం కోసం మీడియా అకాడమి కృషి
- ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ





**కొత్తగూడెం, ఫిబ్రవరి 11 - ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పాత్రికేయుల సంక్షేమానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారని, పాత్రికేయుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.వంద కోట్లు కేటాయించిందని ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని స్థానిక సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ఆడిటోరియంలో రెండు రోజుల పాటు జర్నలిస్టుల శిక్షణా తరగతులను చేపట్టారు. ఇందులో భాగంగా తొలిరోజు ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని



జ్యోతిప్రజ్వలన చేసి శిక్షణా తరగతులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం చెప్పిన విధంగా రూ.వంద కోట్లలో ఇప్పటి వరకు రూ.42 కోట్లు మంజూరు చేశారని, వాటిలో ఇప్పటి వరకు రూ.17 కోట్లు పాత్రికేయుల సంక్షేమానికి వినియోగించినట్లు చెప్పారు. ఇంకా రూ.58 కోట్లు మంజూరు కావాల్సి ఉందని, విడతలు వారీగా మంజూరు అవుతాయన్నారు. మంజూరు చేసిన నిధుల మూలధనం నుంచి పాత్రికేయుల సంక్షేమానికి వినియోగిస్తామని చెప్పారు. రాష్ట్రంలో ఇపనపటి వరకు 490కి పైగా పాత్రికేయుల కుటుంబాలకు మీడియా అకాడమీ ద్వారా లక్ష రూపాయాలు ఆర్థిక సాయం మంజూరుతో పాటు ప్రతీ నెలా రూ.3 వేలు పింఛన్, చదువుకునే పిల్లలకు వెయ్యి రూపాయలు ఉపకార వేతనం మంజూరు చేసినట్లు చెప్పారు. కరోనా కష్టకాలంలో 5 వేల మంది పాత్రికేయులకు రూ.7 కోట్లు సాయం అందించినట్లు చెప్పారు. జర్నలిస్టులు శిక్షణ, సంక్షేమం కోసం మీడియా అకాడమీ కృషి చేస్తుందని అన్నారు. జర్నలిజం ప్రత్యేకమైన వృత్తి అని, నిలబడి ముందుగా సాగాలని చెప్పారు. పాత్రికేయులకు ఇలాంటి శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వసునతన్న అనేక మార్పుల కారణంగా పాత్రికేయులు ఆలోచన చేయాల్సి ఉందని అన్నారు. ఆరోగ్యశ్రీ కార్డులు ద్వారా ఈ ఆరేండ్లలో 33 కోట్ల విలువైన వైద్య సేవలు పాత్రికేయులు వినియోగించుకున్నారని, సీఎం కేసీఆర్ ఖమ్మం సభలో చెప్పిన విధంగా జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు పంపిణీ ప్రక్రియను ప్రారంభించేందుకు రంగం సిద్ధం అయిందని, మరికొన్ని రోజుల్లో అన్ని జిల్లాల్లో పాత్రికేయులకు ఇంటి స్థలాలు ఇస్తామన్నారు. కొత్తగూడెంలో కూడా 15 ఎకరాల్లో ఇంటి స్థలాలు ఇవ్వడానికి గుర్తించారని, ఆధునిక జర్నలిజంపై పాత్రికేయులకు సమగ్రమైన అవగాహన అవసరమని అన్నారు. అనంతరం సోషల్ మీడియా దోరణులు అనే అంశంపై టైమ్స్ ఆఫ్ ఇండియా ఎడిటర్ సుధాకర్‌రెడ్డి, గ్రామీణ వార్తలు అనే అంశంపై సీనియర్ జర్నలిస్టు రమణారావులు పాత్రికేయులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి, మారుతి సాగర్, యోగానంద్, విష్ణువర్ధన్, కల్లోజి శ్రీనివాస్, ఆకుతోట ఆదినారాయణ, వట్టికొండ రవి, నరసింహారావు, చంద్ర నరసింహారావు, షఫీ, బాలయోగి, రెహమాన్, వనజ, పాత్రికేయులు పాల్గొన్నారు. డీపీఆర్‌వో శ్రీనివాస్ మీడియా అకాడమీ



చైర్మన్‌కు మొక్కను బహుకరించి ఘనంగా సత్కరించారు.

## హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ పదోన్నతి పొందిన వెంకటేశ్వర్లు

**ఆళ్లపల్లి ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో స్థానిక ఠాణాలో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లకు ఏఎస్ఐ పదోన్నతి రావడంతో స్థానిక ఎస్ఐ రతీష్ ఆధ్వర్యంలో తన సిబ్బందితో సాలువుతో సత్కరించి, విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లకు ఏఎస్ఐ పద్నోనతి రావడం మాకు ఎంతో హర్షానీయమని వారు అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ పోలీస్ సిబ్బందితోను ఆటు ప్రజలతోనూ ఎంతో మమేకమై వారితో ఉన్నారని, ఈ మండల కేంద్రంలో ప్రజలతోనూ యువకులతోను ప్రజా ప్రతినిధులతో ఎన్నో పరిచయ సంబంధాలను ఏర్పాటు చేసుకునానరని స్థానిక ఠాణాలో పోలీస్ సిబ్బందితో ఉన్నత అధికారులతో ఎంత గౌరవ మర్యాదలతో అందరు వాడిలా అనిపించుకున్నారని వారు అన్నారు. ఏఎస్ఐ వెంకటరెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## నూతన అదనపు ఎస్ఐగా శ్రీను

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ నూతన అదనపు ఎస్ఐగా భూక్య శ్రీను టేకులపల్లి నుండి బదిలీ అయ్యారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న అదనపు ఎస్ఐ రమణారెడ్డి టేకులపల్లి పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు వెలువడ్డాయి.

## చర్ల ఎస్ఐగా పివిఆర్ సూరి

**చర్ల ప్రభాతవార్త:**

చర్ల అదనపు ఎస్ఐగా పివిఆర్ సూరి నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఏడూళ్ల బయ్యారం ఎస్ఐ విధులు నిర్వహించిన ఆయన బదిలీపై ఇక్కడకు రానున్నారు. గతంలో ఇక్కడ నాలుగున్నర సంవత్సరాల పాటు విధులు నిర్వహించిన ఎస్ఐ రాజువర్మ ఇటీవల సిఐ పదోన్నతి పొంది సిద్దిపేట బదిలీ అయ్యారు. అప్పటి నుండి అదనపు ఎస్ఐ పోస్టన కాలీగా ఉండటంతో పోలీసు ఉన్నతాధికారులు రెండవ ఎస్ఐ నియమించారు. మావోయిస్టు ప్రాబల్యం ప్రాంతం కావడంతో చర్ల పోలీసన స్టేషన్‌ను సర్కిల్‌గా ఆప్ గ్రేడ్ చేసిన ప్రభుత్వం సిఐతో పాటు ఇరువురు ఎస్ఐలను నియమించారు. గత మూడు నెలలుగా పోస్ట్ కాళీ ఉండటంతో శుక్రవారం జరిగిన ఎస్ఐల బదిలీలలో భాగంగా ఇక్కడకు ఎస్ఐ సూరి రానున్నారు.

## ఎస్టీ జాబితాలో ఇతర కులాలను చేర్చడం అన్యాయం

**-జాతీయ ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం డిమాండ్**

**పినపాక ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఎస్టీ జాబితాలో 11 కులాలను అక్రమంగా చేరుస్తూ, రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయడం గిరిజన బిడ్డలకు అన్యాయం చేయడమేనని జాతీయ ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా నాయకులు గోగ్గల రామకృష్ణ దొర అన్నారు. జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం మండల అధ్యక్షులు కొమరం శ్రీను అధ్యక్షతన శనివారం మండల కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తన ఓటు బ్యాంకు రాజకీయాల కోసం, వ్యక్తిగత పోకడలతో 11 కులాలను ఎస్టీ జాబితాలో చేరుస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం ప్రకటించిన అసలైన ఆదివాసుల జీవితలలో చీకటిలో నెత్తివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని, బోయ వాల్మీకి, కైత లంబాడీలు, కిరాతులు, సుదరులు, 11 కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం రాజ్యాంగ విరుద్ధమని ఇప్పటికే ఎస్టీ జాబితాలో అక్రమంగా చేర్చుకోబడిన కొన్ని కులాలను తొలగించాలని పోరాటాలు చేస్తున్నామని అన్నారు. అసలే ఆదివాసీ గిరిజనులు ఆర్థికంగా సామాజికంగా వెనకబడి ఉన్నారని, ఇలాంటి తీర్మానాలు ప్రభుత్వాలు చేయడం గిరిజనుల అభివృద్ధికి గొడ్డలి పెట్టు లాంటిదన్నారు. గిరిజన చట్టాలైన భూబదలింపు నిషేద చట్టం 1/59, 1/70, పేసా, చట్టాల అమలులో నిర్లక్ష్యం వహించడం జరుగుతుందని, భవిష్యత్తులో కలిసివచ్చే ఆదివాసీ, గిరిజన సంఘాలతో గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా న్యాయపోరాటం కొనసాగించడానికి ఆదివాసీలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘ ప్రధాన కార్యదర్శి సారయ్య, సభ్యులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో దేశీ శిక్షణ తరగతులు

**-కంది సుబ్బారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో పర్యటించిన డీలర్లు**

**పినపాక ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గొట్టిల్ల గ్రామంలో ఏడూళ్ళ బయ్యారంకు చెందిన కంది సుబ్బారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో దేశీ శిక్షణ తరగతులను శనివారం నిర్వహించారు. శిక్షణ తరగతులలో భాగంగా పలు మండలాలలకు చెందిన ఆరవ విభాగానికి చెందిన డీలర్లకు శిక్షణ తరగతులను నిర్వహించామని బయ్యారం వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావు తెలిపారు. కంది సుబ్బారెడ్డి సాగుచేస్తున్న వ్యవసాయ క్షేత్రంలో




పర్యటించిన డీలర్లు సెమీ ఆర్గానిక్ విధానంలో సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్, యాపిల్ బేర్, జామ, టమాటా తోటలను సనిశీలించి పంటల సాగు విధానం గురించి సుబ్బారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. తాను అనుసరిస్తున్న చర్యలను డీలర్లకు సుబ్బారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో దేశి ప్రోగ్రాం కోఆర్డినేటర్ దామోదర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పడిగ నాగయ్య, పలు మండలాలకు చెందిన డీలర్లు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# క్షమాగుణం అలవర్చుకోవాలి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా॥ టి శ్రీనివాసరావు



*ఖమ్మం, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త) :*
మానవులంతా కక్షలు, కార్పణ్యాలు మాని క్షమాగుణం అలవర్చుకోవాలని, క్షమించడం అనేది అత్యుత్తమ లక్షణమని, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా॥ టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా న్యాయసేవా సదన్‌లో జాతీయ లోక్ అధాలత్ ప్రక్రియను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..... క్షణికావేశంలో చేసిన తప్పలను పెద్ద మనస్సుతో క్షమించి రాజీమార్గంలోప్రయాణించాలని సూచించారు. సమాజ సుఖ, శాంతులతో రాజీ మార్గమే ఉత్తమమన్నారు. కలహిస్తున్న కక్షిదారుల ముఖాలపై చిరునవ్వు చూడటమే లోక్ అధాలత్ ధ్యేయమనిఅన్నారు. కలహాలు లేని సమాజమే అభివృద్ధి చెందుతుందన్నారు. సత్వర న్యాయం అందుబాటులో ఉన్న సమాజం ఉన్న దేశం ప్రగతి సాధిస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా కోర్టు సముదాయంలో నిర్వహించిన జాతీయ లోక్ అధాలత్ లో జిల్లా ప్రధాన న్యామూర్తి చొరవతో 2019 మే నేలలో జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో టాటాప్రాజెక్ట్స్ లిమిటెడ్ కంపెనీలో డిప్యూటీ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న గంగుల త్రినాథ్ రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆయన తల్లిదండ్రులు, భార్య ఖమ్మం కోర్టులో భీమా కంపెనీపై రూ. కోటీ కేసు దాఖలు చేశారు. ఇట్టి కేసును జాతీయ లోక్ అధాలత్‌లో రాజీకి జిల్లా ప్రదాన న్యాయమూర్తి ప్రతిపాదించారు. ఇరుపక్షాల వారిని పిలిపించి భీమా కంపెనీ వారితో రాజీకి మార్గం కల్పించి కక్షిదారులకు రూ. కోటి పరిహారం రాజీమార్గం ద్వారా అవార్డు జారీ చేశారు. రోడ్డు ప్రమాదం కేసులో ఇంత పెద్ద మొత్తంలో పరిహారం లోక్ అధాలత్ లభించడం తెలంగాణాలోనే ఇది ప్రథమమని భీమా కంపెనీ న్యాయవాది తెలిపారు. న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జీ మహ్మద్ అబ్దుల్ జావేద్ పాషా మాట్లాడుతూ.... గత సంవత్సరంజాతీయ లోక్ అధాలత్ లో మొత్తం 62,587 కేసులు పరిష్కారం అవగా ఇందులో 574 సీవిల్ కేసులున్నాయన్నారు. బార్ అసోసియేషన్ అద్యక్షులు గొల్లపూడి రామారావు మాట్లాడుతూ.... బ్యాంకు, ఇతర ఆర్థిక సంసథ్రలు కక్షిదారులు పట్ల ఉదారంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు ఆర్ దేనీరూథ్, ఎన్ అమరావతి, కె ఆశారాణి, పి మౌనిక, ఎన్ శాంతిసోని, ఆర్ శాంతిలత, న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ అధికారణి రేణుకరాజ్‌కుమార్, యూనియన్ బ్యాంకు డివిజనల్ మేనేజర్, న్యాయవాదులు, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌బిఐటీలో ముగిసిన ప్రధాన్ శిక్షణా కార్యక్రమం



*ఖమ్మం విద్యావిభాగం, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త) :*
ఖమ్మం నగరంలోని ఎస్‌బిఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో స్వేచ్ఛా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 5రోజులుగ నిర్వహిస్తున్న డేటా విజువలైజేషన్ యూజింగ్ ఫైదాన్ అనే వర్క్ షాప్ శనివరంతో ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ.... విద్యార్థులకు ఫైదాన్ ఆవశ్యకత చాలా అవసరమని ప్రస్తుత ప్రపంచంలో ఫైదాన్ పై మరిన్ని ఉపాధి అవకాశాలు ఉన్నాయని అన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాడెంట్ డా॥ జి దాత్రి మాట్లాడు తూ.... విద్యారుద్థలకు మరిన్ని వర్క్‌షాప్ ఇంటర్న్‌షిప్ అందించడానికి టీపీవో సెల్ ఎప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి రాజ్‌కుమార్ మాట్లాడుతూ.... విద్యార్థులకు ఇటువంటి వర్క్‌షాప్‌లు మరిన్ని నిర్వహిస్తామ న్నారు. ఇటువంటి వర్క్‌షాప్‌లు ఇంతకు ముందు మూడవ, చివరి సంవత్సరం విద్యార్థులకు మాత్రమే జరిగేవని, ఈ సంవత్సరం నుండి ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు కూడా ప్రారంభించామని తెలిపారు. స్వేచ్ఛ ఫౌండేషన్ సభ్యులు నరేంద్ర మాట్లాడుతూ..... టాప్ ఇంజనీరింగ్ కళాశాలలు విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేసి వర్క్ షాప్‌లు నిర్వహజిస్తారని, కానీ ఎస్‌బిఐటీ కళాశాల విద్యార్థుల ఏమాత్రం భారం లేకుండా యాజమాన్యమే భరించడం అభినందనీయమన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కృష్ణ సర్టిఫికెట్లు అందించడంతో స్వేచ్ఛా ఫౌండేషన్ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గంధం ఎనివాసరావు, అకడమిక్ డైరెక్టర్లు డా॥ ఎవివి శివప్రసాద్, డా॥ జి సుభాష్‌చందర్, జి ప్రవీణ్‌కుమార్, హెచ్‌వోడిలు డా॥ బి రవికుమార్, డా॥ కె అమితబిందాజ్, డా॥ టి చరణ్‌సింగ్, సురేష్, టీపీఓలు ఏ మల్లిఖార్జున్, ఎన్ సవిత తదితరులు పాల్గొన్నారు.




# కేటీపీఎస్ ప్రమాద ఘటనపై ఎంపీ నామా ఆరా

## - క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి

*కొత్తగూడెం, ఫిబ్రవరి 11 - (ప్రభాతవార్త):*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ థర్మల్ పవర్ స్టేషన్‌లో శనివారం జరిగిన ప్రమాద ఘటనపై బీఆర్ఎస్ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు ఫోన్‌లో సంబంధిత ఉన్నతాధి కారులతో మాట్లా డారు. ప్రమాదంలో గాయపడిన కేటీపీఎస్ కార్మికులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని నామా అధికారులను కోరారు. కేటీపీఎస్‌లో మెయింటినెన్స్ పనులు రిపేర్లు చేస్తుండగా ప్రమాదం జరిగి, ముగ్గురు కార్మికులు గాయపడిన సంగతి తెలిసిందే. విషయం తెలియగానే నామా వెంటనే అధికారులతో పాటు స్థానిక పార్టీ నాయకులతో కూడా మాట్లాడి, క్షతగాత్రులకు అన్ని విధాలా అండగా ఉండి ఆదుకోవాలని, దగ్గరుండి చికిత్సకు సహకరించాలని నామా కోరారు. క్షతగాత్రులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చికిత్స అందిస్తున్నట్లు ఈ సందర్భంగా కేటీపీఎస్ అధికారులు నామాకు వివరించారు.






# రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పలికిన అదనపు కలెక్టర్ మధుసూదన్

*ఖమ్మం, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త) :*



రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి పార్థసారధి సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంకు విచ్చేసిన సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్ మధుసూదన్, ఎన్నికల కమిషనర్‌కు పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి వివి అప్పారావు, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ మల్లీశ్వరి, ఏసీపీలు ప్రసన్న కుమార్, బస్వారెడ్డి, కలెక్టర్ ఆఫీస్ ఏవో మదన్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# డెస్క్ జర్నలిస్టులు... వర్కింగ్ జర్నలిస్టులే....

## ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ

*ఖమ్మం, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త) :*
డెస్క్ జర్నలిస్టులు... వర్కింగ్ జర్నలిస్టులేనని, జర్నలిస్టులకు కేటాయించే ఇండ్ల స్థలాల ప్రక్రియలో అర్హులైన డెస్క్ జర్నలిస్టులకు అందుతాయని రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ శనివారం పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జర్నలిస్టులకు నిర్వహించే శిక్షణ తరగతులలో పాల్గొనేందుకు వెలుతున్న నేపథ్యంలో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో టీయుడబ్ల్యుజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, టెంజు జిల్లా రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో డెస్క్ జర్నలిస్టులు ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, టీయుడబ్ల్యుజే (టీజేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. డెస్క్ జర్నలిస్టులు అధ్యక్ష కార్యదరు్శలు ప్రతాపురం శ్రీనివాస్, బొమ్మగాని వంశీ (పిచ్చయ్య)ల ఆధ్వర్యంలో డెస్క్ జర్నలిస్టులు ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణను కలిసి మెమోరాండంను అందజేశారు. అనంతరం టీజేఎఫ్ నూతన డెస్క్ జర్నలిస్టుల కమిటీని అల్లం నారాయణ అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ... జనవరి 18న ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ బహిరంగ సభలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు పక్షం రోజుల్లోనే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు పంపిణీ కార్యక్రమంను రాష్ట్ర మంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్, తన్నీరు హరీష్‌రావులు వేగవంతం చేసి జర్నలిస్టుల కుటుంబాలలో ఆనందాన్ని నింపారని తెలిపారు. రాష్ట్రంలో పని చేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డెస్క్ జర్నలిస్టుల యూనియన్ ఉపాధ్యక్షులు రతన్, అచ్చిరెడ్డి, కోశాధికారి అంజి, టీజేఎఫ్ నాయకులు రాజేంద్రప్రసాద్, యలమందల జగదీష్, ముత్యాల కోటేశ్వరరావు, పి తిరుపతిరావు, టిక్కి గోపి తదితరులు పాల్గొన్నారు.






# లోక్ అదాలత్‌లో 253 కేసులు పరిష్కారం

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 11:** మణుగూరు జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 253 కేసులు పరిష్కారం అయ్యాయి. ఆయా పోలీసు స్టేషన్‌లో పోలీసులు నమోదు చేసిన కేసుల్లో నేరం అంగీకరించిన ముద్దాయిలకు రూ.3,12,200 జరిమాన విధించారు. సీసీ కాంప్రమైజ్ కేసులు 40, సీసీ అడ్మిషన్ 61, ఎక్సైజ్ 6, ఎన్ఐ యాక్టు 3, ఎంసీ 2, ఎస్‌టీసీ 130, ఇతర కేసులు11 మొత్తం 253 కేసులు పరిష్కారం అయ్యాయి. సీసీ అడ్మిషన్ కేసుల్లో రూ.1,17,000, ఎస్‌టీసీ కేసుల్లో రూ.1,95,200లు మొత్తం 3,12,200 జరిమాన విధించినట్లు తెలిపారు. తొలుత కోర్టు ఆవరణలో న్యాయ చైతన్య సదస్సు




నిర్వహించారు. ఈ సదస్సుల్లో మెజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు, ఏడూళ్ల బయ్యారం సీఐ బి.రాజగోపాల్, న్యాయ వాదులు రామ్మోహన్‌రావు, చిర్ర రవి, శైలజా, కందిమల నర్సింహారావు, పద్మావతి, జాడి చొక్కయ్య, సర్వేశ్వర్‌రావు, సంధ్య, సరస్వతి, మేదరమెట్ల శ్రీనివాసరావు, పోశం భాస్కర్‌రావు, బిక్కసాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## సీతమ్మసాగర్ కరకట్ట పనులను అడ్డుకున్న రైతులు

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 11:**



మణుగూరు మండలంలోని మణుగూరు ఓసీ సమీపంలో గోదావరి ఒడ్డున జరుగుతున్న సీతమ్మసాగర్ కరకట్ట నిర్మాణ పనులను మణుగూరు రైతులు శనివారం అడ్డుకున్నారు. తమకు నష్టపరిహారం చెల్లించే వరకు తమ భూముల్లో పనులు నిర్వహించరాదని ఆందోళన నిర్వహించారు. నిర్వాసిత రైతులు యంత్రాలను అడ్డుకుని పనులు నిలిపివేసి బైఠాయించి నిరసన తెలిపారు.

## మొండికుంటలో ప్రజాగోస-బీజేపీ భరోసా కార్యక్రమం

**అశ్వాపురం,ఫిబ్రవరి11,ప్రభాతవార్త.**



బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పిలుపుమేరకు రాష్ట్రవాప్తంగా చేపడుతున్న పోలింగ్ బూత్ శక్తి కేంద్రాల స్ట్రీట్ కార్నర్ సమావేశాన్ని శనివారం మొండికుంటలో పార్టీ మండల అధ్యక్షుడు తాటిపాముల ఐలయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ రా ష్ట్రనాయకులు,అగ్రికల్చర్ రైస్ రీసెర్చ్‌కమిటి మెంబర్ ముస్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,కేంద్రప్రభుత్వం అందిస్తున్న నిధులను రాష్ట్రప్రభుత్వం దారి మళ్ళిస్తూ,తమ నిధులుగా కేసీఆర్ చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు.అనంతరం రాష్ట్రప్రభుత్వ వైఫల్యాలను, కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలను వివరించే ప్రజాగోస -బీజేపీ భరోసా కరపత్రాలను ప్రజలకు అందజేశారు.ఈ కార ్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పాటి వెంకటరెడ్డి,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గోసుల రాములు,మొండికుంట పోలింగ్ బూత్ అధ్యక్షులు పసునూరి సురేష్,మండల కార్యదర్శి సురకంటి గంగారెడ్డి,మండల నాయ కులు బలబద్ర రామకృష్ణ,వేల్పుల నాగేంద్రం,చల్లంగి రాము, సురకంటి జీవన్‌రెడ్డి,కొమిరెల్లి సాయిరెడ్డి,కొరగట్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## గ్రామ కార్యదర్శుల ఇష్టా రాజ్యం

### గ్రామ సభల తీర్మాణాలు లేకుండాను కాంట్రాక్ట్ పనులు

### అధికార ప్రతిపక్ష నాయకుల కుమ్మక్కు

**మంగపేట ఫిబ్రవరి11, ప్రభాతవార్త**



మంగపేట మండలంలోని గ్రామ కార్యదర్శులు తమ ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారని గ్రామ సభల్లో తీర్మాణం చేయకుండా వారికి నచ్చిన వారికి కాంట్రాక్టు పనులను అప్పగిస్తున్నారని దీనిలో అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీల నాయకులు కుమ్మక్కై పనులను పంచుకుంటున్నారని బిజేపీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎండీ యాకూబ్‌పాషా శనివారం ఒక సమావేశంలో విమర్శించారు. మంగపేట మండలంలోని గ్రామ పంచాయితీల్లో ఎటువంటి పనులు చేయాలన్నా ముందుగా గ్రామ సభలు నిర్వహించి ఆగ్రామ సభల్లో వివరాలు వెల్లడించి అది గ్రామస్తులకు ఆమోదమైతేనే తీర్మాణం చేసి సంబందిత వ్యక్తులకు పనులను అప్పగిస్తారు ఈవిదంగా ఉంటుందని అయితే కొందరు కార్యదర్శులు గ్రామ సభలను నిర్వహించకుండా అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులకు పనులను అప్పగిస్తున్నారని యాకూబ్‌పాషా ఆరోపించారు. మంగపేట మండలంలో గత 15సంవత్సరాలకు పైగా స్థానిక సంస్థల ఎన్నికలు జరగక పోవడంతో గ్రామ కార్యదర్శులకే పెత్తనాన్ని అప్పగించారని వారు ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరు చేసిన నిధులను గ్రామ సభల ఆమోద తీర్మాణం లేకుండానే పనులను అప్పగిస్తున్నారని ఆయన ఆరోపించారు. గ్రామాలల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలంటే తప్పని సరిగా గ్రామ సభల్లో తీర్మానం చేయాలని లేకుంటే ఆపనులకు లెక్క ఉండదని ఇదే కాకుండా అధికార పార్టీకి చెందిన నాయకులు ప్రభుత్వ అధికారులతో కుమ్మక్కై వారికి నచ్చిన విధంగా గ్రామ సభల్లో తీర్మాణం చేయకుండా వీడీసీలు తీసుకుంటారని ఆయన ప్రశ్నించారు. ఇక నుండి గ్రామ సభల్లో తీర్మాణాలు లేకుండా వీడీసీలు ఇస్తే జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేస్తానని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి సయ్యద్ అహ్మద్ హుస్సేన్, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్,బైక్ ఢీ కొని ఇద్దరు మృతి

**కరకగూడెం,ప్రభాతవార్త:**



ట్రాక్టర్,బైక్ ఢీకొని ఇద్దరు ఘటనా స్థలంలోనే దుర్మరణం చెందారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం సీతారాంపురం గ్రామ శివారు వద్ద శనివారం సాయంత్రం ఈ దుర్ఘటన జరిగింది..మృతుల కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కరకగూడెం విద్యుత్ కార్యాలయంలో ఆపరేటర్‌గా పనిచేస్తున్న బుగ్గ రవికుమార్(35)అతని స్నేహితుడు బాదే సంతోష్(23) కలిసి కరెంటు ఆఫీస్‌వద్ద నుండి ద్విచక్రవాహనంపై వెళుతుండగా జామాయిల్ లోడ్‌తో అనంతారం వైపు నుండి సారపాక వెళుతున్న ట్రాక్టర్‌ను సీతారాంపురం గ్రామం వద్ద బలంగా ఢీకొనడంతో అక్కడికక్కడే ఇరువ ురు మృతిచెందారు.వీరి అకాల మరణంతో కరకగూడెంలో గ్రామంలో విషాధ ఛాయ లు అలముకున్నాయి.





## జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**కేసముద్రం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

రాష్ట్రంలోని జర్నలిస్టులకు సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానాలు చేయాలని నేషనల్ హ్యూమన్‌రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్ చేసారు. రాష్ట్రంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలతో పాటు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు కట్టించి ఇస్తామని ఇటీవల జరిగిన పలు బహిరంగ సభల్లో సిఎం కెసిఆర్ హామీలు ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ప్రస్తుత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో జర్నలిస్టుల సంక్షేమం గురించి స్పష్టమైన నిర్ణయాలు ప్రకటించకపోవడం విచారకరమన్నారు. జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం తగదన్నారు. ప్రజలకు ప్రభుత్వాలకు వారధులుగా పని చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం పట్ల ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తగిన రీతిలో స్పందించాలని డిమాండ్ చేసారు. జర్నలిస్టుల సంక్షేమం కొరకు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని, వారి పిల్లలకు ఉన్నత విద్య అవకాశాల్లో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని కోరారు. జర్నలిస్టులందరికీ హెల్త్‌కార్డులు, అక్రిడేషన్ కార్డులు జారీ చేసే విశయంలో సంబంధిత శాఖల అధికారులు జవాబుదారీతనం, పారదర్శకత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ మండల అధ్యక్షుడు కొనకటి మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి పాదయాత్రను జయప్రదం చేయండి

**అశ్వాపురం,ఫిబ్రవరి11,ప్రభాతవార్త.**

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పినపాక నియోజకవర్గంలో రేపటినుండి చేపట్టే పాదయాత్రను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్యదొర పిలుపునిచ్చారు.శనివారం ఆయన మండలకేంద్రంలో పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడుతూ రాహుల్‌గాంధీ చేట్టిన భారత్ జోడో యాత్రను స్ఫూర్తిగా తీసుకొని,రేవంత్‌రెడ్డి ములుగు జిల్లా మేడారం నుండి హాత్‌సే హాత్ జోడో పాదయాత్ర ప్రారంభించారని,జిల్లా ప్రజలు,కాంగ్రెస్ శ్రేణులు రేవంత్‌రెడ్డి పాయాత్ర కొరకు ఎదురు



చూస్తున్నారని,నియోజకవర్గం నుండి భారీసంఖ్యలో పాదయాత్రలో పాల్గొంటున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో టిపిసిసి సభ్యులు తాళ్ళూరి చక్రవర్తి,అశ్వాపురం మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య,బూర్గంపాడు మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, మల్లెల మడుగు ఎంపీటీసీ బేతం రామకృష్ణ, మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎం.డి ఖాన్, నియోజకవర్గ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి,కనితి కృష్ణ,బీసీసెల్ మండల అధ్యక్షులు బచ్చు వెంకటరమణ,కాకా రాములు, నర్సింహారావు, కరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

## -సిపియం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్



మహబూబాబాద్‌రూరల్,ఫిబ్రవరి11.ప్రభాత వార్త: నిరుపేదలకు ఉపాధికోసం ఆనాడు కేంద్రప్రభుత్వం మాహాత్మజాతీయ ఉపాధిహామి పథకాన్ని అమలు చెస్తే నేడు కేంద్రంలో పాలిస్తున్న బిజేపి ప్రభుత్వం నిర్వీర్యం చెసేందుకు కుట్ర చెస్తుందని సిపియం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు చేపూరి గణేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత కూలీలకు కొనుగోలు శక్తి పెరుగడానికి దోహదపడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకాన్ని ఇలా చెయడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ పథకానికి నిధుల కేటాయింపు పట్ల పక్షపాతం వహిస్తున్నారని దేశవ్యాప్తంగా ఇప్పటికే సుమారు 2కోట్ల మంది గ్రామీణ పేదలు ఉపాధిహామి పని కోసం ధరఖాస్తు చేసుకోగా పనిలేదన్న పేరుతో దొంగలెక్కలు చూపెడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇలాంటి ఆలోచనలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న, మండల కార్యదర్శి దెడ్డెల రాంమ్మూర్తి, కుర్రమహేష్, నాగెళ్లి సురేష్, ఇస్లావత్ జోగ్య,బాలు,బ్రహ్మం, సుధాకర్, నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.




## 39 మెగావాట్ సింగరేణి సోలార్ ప్లాంట్ వార్షిక తనిఖీ



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందులోని సింగరేణి సంస్థ నిర్మించిన 39 మెగావాట్ సోలార్ పవర్ ప్లాంట్ వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం చీఫ్ ఎలక్ట్రీకల్ ఇన్స్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ తెలంగాణ శ్రీనివాస్, ఆయన బృందం సభ్యులు తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా వారు ఇన్వర్టర్లు, మెయిన్



కంట్రోల్ రూమ్, బ్యాటరీ బ్యాంక్, గ్రిడ్ కనెక్షన్స్, సోలార్ ప్యానల్స్‌ను తనిఖీ చేసి సంబంధిత అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు, ఏరియా ఇంజనీర్ జి.ప్రభాకర్‌రావు, ఏజీఎం (బీహెచ్‌ఈఎల్) రాంచందర్, డీజీఎం వర్క్‌షాప్ శేఖర్‌బాబు, డీవైఎస్‌ఈ వీరానాయక్‌లు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు చారిటి చేయూత



కురవి,ఫిబ్రవరి11,ప్రభాతవార్త: ఆర్థికస్థోమత లేక వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను చూసి వారికి ఆర్థికంగా సహాయం చెయాలన్న ధృడసంకల్పంతో వికలాంగులకు సర్వేంట్స్ ఆఫ్ చారిటీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని మోద్గులగూడెం గ్రామంలో సంస్థ సభ్యులు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన వికలాంగులకు పది కిలోల బియ్యంతోపాటు వంటసామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఎన్‌పిఆర్‌డి జిల్లా కార్యదర్శి సయ్యద్‌ఖాజా, సర్వేంట్ ఆఫ్ చారిటి సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ పాతర్‌పాల్, రాజు,గుండు రవి పలువురు దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు కాంగ్రెస్ ద్వారానే న్యాయం



కురవి,ఫిబ్రవరి11,ప్రభాతవార్త: స్వరాష్ట్రం కోంస సకలజనులు పోరాడి సాదించుకున్న రాష్ట్రంలో పరిపాలిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ కుటుంబానికే న్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శ్యామల శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. పెదల సమస్యలు పరిష్కారం కావాలంటే కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే సాధ్యమవుతుందని రానున్న రోజుల్లో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాలోతు రాజ్‌ఫుత్, ఎడ్ల వెంకన్న, ఎంపిటిసి బోడ శ్రీనివాస్, అక్కినపల్లి లింగన్న,ముత్తిలింగం, అభినాష్,సోను,నవీన్, సాయికుమార్, కళ్యాణ్,బిక్షపతి,కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్‌ను వెంటనే విడుదల చేయాలి



కురవి,ఫిబ్రవరి11,ప్రభాతవార్త: అట్టడుగుస్థాయి నుండి వ్యాపారవెత్తగా ఎదుగుతున్న ఎరుకల సంఘం రాష్ట్రనాయకుడు కుతాడి శ్రీనివాస్‌ను అరెస్ట్‌చెయడం హేయమైన చర్య అని రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి కుమార్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కుతాడి శ్రీనివాస్ కుమారుని వివాహం జరుగుతున్న సమయంలో ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని సంఘం తరుపున తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తక్షణమే విడుదల చేయాలని లేనిపక్షంలో ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెరం వీరస్వామి, మండల నాయకులు వెంకన్న, స్వామి, కృష్ణ, నాగన్న, వీరభద్రం, ప్రశాంత్,మురళి,నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పట్టుదలతో చదివి ఫలితాలు సాదించాలి



మహబూబాబాద్, ఫిబ్రవరి11,ప్రభాతవార్త: ఈ విద్యాసంవత్సరంలో పదవ తరగతి విద్యార్థులు పట్టుదలతో చదివి ఫలితాలు సాదించాలని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు సంక బద్రినారాయణ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల రాష్ట్రప్రభుత్వం పదొవ తరగతి విద్యార్థులు ప్రత్యేక తరగతలు నిర్వహిస్తున్నామని, ఈ సమయంలో విద్యార్థులకు పౌష్టిక ఆహారం ఇచ్చేందుకు నిదులు మంజూరు చేయడం స్వాగతిస్తున్నామన్నారు. ఉపాద్యాయుల బదిలీలు, పదోన్నతులలో ఎలాంటి అవకతవకలు లేకుండా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి సత్తిరెడ్డి, మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి భూక్య రమోజినాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ సభ్యులు సామాజిక సేవలో ముందుండాలి

హసన్‌పర్తి ప్రభాతవార్త ఫిభ్రవరి 11: విధ్య వైధ్యం వృత్తిలో ఉన్న వాసవి మాత క్లబ్ క్లబ్ సభ్యులు సామాజిక సేవలో ముందుండాలని నగర మాజీ మేయర్ గుండా ప్రకాశ్ రావు అన్నారు. శనివానం హసన్‌పర్తి మండలం వాసవి మాత క్లబ్ నూతన కార్యర్గం ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిదిగా జిల్లా గవర్నర్ శ్రీమతి రవ్వ గీత, జిల్లా అధ్యక్షుడు చిదర కరంచంద్, పాల్గొని వారితో ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక సేవ అనేది గురుతర భాధ్యతకంటే గొప్పదని వాసవి క్లబ్ సభ్యులు విధ్య, వైధ్యం పలు రంగాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ అరోగ్యమైన వాతావరనం, జ్ఞానంతో కూడిన సమాజానికి అవసరం అయ్యే వృత్తిలో ఉన్నవారని అన్నారు. సమాజ సేవలో మంచి గుర్తింపు సాధించాలని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్‌నేషనల్ జాయింట్ సెక్రెటరి దొడ్డ మోహన్ రావు, ఇంటర్ నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ చకినాల రాజేశ్వర్ రావు, జిల్లా కార్యదర్శి సునీత, కోశాధికారి శైలజ, వైస్ గవర్నర్ సాంబమూర్తి, ఆర్‌సి బెలిదె లక్ష్మన్, జెట్‌సి అప్పని శంకర్, ప్రముఖ కవి మాదారపు వాణిశ్రీ, పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

మామునూర్ ప్రభాతవార్త ఫిభ్రవరి 11: రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో కార్మిక భవణ నిర్మాణం చేపడుతామని అసెంబ్లీ సమావేశాల సాక్షిగా ప్రకటన చేసిన కేసిఆర్ చిత్ర పటానికి భవన నిర్మాన రంగాల కార్మిక సంఘాల నాయకులు రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎంజాల మల్లేశం, హన్మకొండ జిల్లా కమిటి అద్వర్యంలో శనివారం పాలాభిషేకం నిర్వహించారు. కార్మిక భాందవ్యుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజల పక్షపాతిగా నిరూపించు కున్నాడని అన్నారు. కార్మికులతో కలిసి అన్ని విధాలుగా సహాయ సహాకారాలు అందించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ ఛీప్‌విఫ్ దాస్యం వినయ్ బాస్కర్‌కు కార్మికుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. జిల్లాకో కార్మిక భవణాల నిర్మానం ప్రకటనతో తెంగాణ రాష్టంలోని ప్రతి కార్మికుడు కెసిఆర్‌కు రుణపడి ఉంటాడని ఈ సందర్బంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా వడ్డెపల్లి నాయకులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై అవగాహన



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియా ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాల్లో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై అవగాహన అనే అంశంపై 101వ వారం కార్యక్రమం ఇల్లెందు ఏరియా జీఎం కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడటం వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. కాలనీల్లో ప్లాస్టిక్ వాడకుండా చర్యలు తీసుకోవాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం ద్వారా అనర్థాలను తొలగించ వచ్చని, అందరూ వీలైనంత వరకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిచి నార సంచులు వాడాలని తెలిపారు. ఈ సందర్భంగా నార సంచులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, ఏజీఎం (ఇఅండ్ఎం) జి.ప్రభాకర్‌రావు, ఏజీఎం (ఐఈ) గిరిధరరావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం వర్క్‌షాప్ శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# జాతర వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి తుమ్మల





అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త: మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు మండల పరిధిలోని నారాయణపురం వద్ద వేంచేసి ఉన్న శ్రీ కట్టమైసమ్మ తల్లి జాతర వేడుకల్లో శనివారం పాల్గొన్నారు. ముందుగా ఆయన మాజీ సొసైటీ చైర్మన్ డిఎంకె మహిపాల్ ఇంటి వద్ద మండల నాయకులతో ఆయన కొంతసేపు ముచ్చటించారు. కాగా ఇటీవల అశ్వారావుపేట నియోజకవర్గ యువజన అధ్యక్షుడిగా నియామకం అయిన మోటూరి మోహన్‌ను తుమ్మల ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం జాతర వేడుకలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ క్రమంలో స్థానిక నాయకులకు ఆయన చురకలు అంటించారు. మీ తీరు మారకుంటే ఎమ్మెల్యే ఓటమికి మీరే కారణం అవ్వొచ్చని అంటూ ఎమ్మెల్యే అనుచరులపై తుమ్మల కామెంట్ చేశారు. స్థానిక నాయకులను, సర్పంచ్‌లను కలుపుకొని వెళ్ళాలని సూచించారు. ఉన్న ఎమ్మెల్యే మంచి వ్యక్తి అని ఎవరికి కీడు చేసేవారు కాదని కావున అందరిని కలుపుకుంటూ పోతే అందరికి మంచిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, బండి పుల్లారావు, కోటగిరి సీతారామస్వామి, సత్యవరపు సంపూర్ణ, యుఎస్ ప్రకాషరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూములకు త్వరలో పట్టాలు అందుతాయి



అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: పోడు భూములకు త్వరలో పట్టాలు అందుతాయని స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పేర్కొన్నారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో ముఖ్యమంత్రి కెసిఆర్ పోడుభూముల విషయంపై స్పష్టమైన వివరణ ఇచ్చారని ఈ క్రమంలో మండలంలో దాదాపు 6వేల ఎకరాలకు పట్టాలు రానున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బండి పుల్లారావు, డిఎంకె మహిపాల్, కోటగిరి సీతారామస్వామి, సంకా ప్రసాద్, సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మియాజానీ 14వ వర్ధంతి




అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: కామ్రేడ్ సయ్యద్ మియాజానీ 14వ వర్తంతి కార్యక్రమాన్ని మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో స్థానిక మియాజానీ స్థూపం వద్ద జెండా ఆవిష్కరణ చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ నిస్వార్థ సేవకు మారుపేరు సయ్యద్ మియాజానీ అని అన్నారు. పేదల తరపున ఆయన అనేక పోరాటాలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ సలీం, యార్లగడ్డ భాస్కరరావు, గన్నెన రామకృష్ణ, సయ్యద్ రఫీ, సత్యవతి, రిజ్వాన తదితరులు పాల్గొన్నారు.

## కట్టమైసమ్మ ఆలయానికి వెండి చెంబు వితరణ

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: మండల పరిధిలోని నారాయణపురం వద్ద గల కట్టమైసమ్మ తల్లి దేవాలయానికి కొత్తూరుకు చెందిన భక్తులు వెంచి చెంబును వితరణగా అందజేశారు. కొత్తూరుకు చెందిన కొండపాటి శ్రీరామచంద్రమూర్తి రూ.11,600ల విలువ చేసే వెండి చెంబును శనివారం ఆలయంలో అందజేశారు.



## రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి

దమ్మపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:





రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మరణించిన సంఘటన శనివారం తెల్లవారుజామున మండల శివారులో చోటు చేసుకుంది. సత్తుపల్లికి చెందిన ఉపాధ్యాయుడు అత్తులూరి వెంకట శ్రీనివాసరావు(54) ద్వారకా తిరుమల ఓ వివాహ వేడుకకు వెళ్ళి తిరిగి వస్తుండగా మండల శివారు అచ్యుతాపుంర స్టేజి సమీపంలో వాహనం అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టారు. దీంతో ఆయన తలకు తీవ్ర గాయం కావడంతో 108 ద్వారా సత్తుపల్లి ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తీసుకువెళ్ళగా పరిస్థితి విషమిచి ఆయన మరణించారు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పంచాయతీ కార్మికుల పాదయాత్రను జయప్రదం చేయాలి



అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: గ్రామ పంచాయతీ సిబ్బంది నిర్వహించతలపెట్టిన పాదయాత్రను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద పాదయాత్రకు సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్‌కోడ్‌లను తెచ్చిందని అన్నారు. ఈ నూతన లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలని, పంచాయత ఈకార్మికులకు రూ.26వేల వేతనం ఇవ్వాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన పాదయాత్రకు మద్దతుగా ఈనెల 20న జిల్లాలో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాల్వంచ పెద్దమ్మతల్లి గుడి నుండి కలెక్టరేట్ వరకూ పాదయాత్ర జరుగుతుందని ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేసుపాక నర్సింహారావు, నాగేంద్రరావు, మురళి, నందు, శ్రీనివాసరావు, తిరుపతమ్మ, రంజిత్ సింగ్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.




## బొడ్రాయి ఏర్పాటు చేస్తే సకల ఏర్పాట్లు ఉచితంగా చేస్తా

## - వేదపండితులు కామవరపు



దమ్మపేట రూరల్ ,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త : మండల కేంద్రంలో అన్నిశుభాలకు మంచిదైనటువంటి గ్రామ దేవతలు కొలువుదీరే బొడ్రాయి ప్రతిష్టాపన చేసినట్లైతే అందుకు సంబందించిన పూర్తి ఏర్పాట్లను తన తండ్రి గారైన కామవరపు పురుషోత్తమశాస్త్రి పేరిట తగిన ఏర్పాట్లను ఉచితంగా అందజేయడానికి తాను సిద్దంగా ఉన్నానని పట్టణానికి చెందిన ప్రముఖ వేదపండితులు, గండపేరిండ దార్శనీకులు కామవరపు విజయమారుతీ శర్మ శనివారం ఓ కార్యక్రమంలో తెలిపారు. స్థానిక మున్నూరు కాపు వీదిలో నూతనంగా నిర్మించతలపెట్టిన మున్నూరుకాపు సంఘ తాత్కాలిక షెడ్ ను ప్రారంభించడానికి ఆయన ముఖ్యఅతిధులుగా విచ్చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో అతిపెద్ద సంఖ్యలో మూడవ స్థానంలో ఉన్న మున్నూరు కాపు వర్గానికి చెందిన వారికి తప్పనిసరిగ్గా పక్కా భవన సముదాయం ఉండాలని సూచించారు. అందకు స్థలాన్ని బహుకరించిన మున్నూరు కాపు కులపెద్ద చిన్నశెట్టి రంగయ్య కుమారులను అభినందించారు. గ్రామంలో అనేక ప్రజా ఉపయోగ సేవలను అందించిన వారిని సత్కరించారు. అనంతరం కాపుల కోరిక మేరకు బొడ్రాయి ఏర్పాటు చేయాలని కోరగా , అందుకు అవసరమైన అనువైన స్థలసమూహాన్ని గుర్తించినట్లైతే అందుకు అవసరమైన ఏర్పాట్లను తనవంతుగా ఉచితంగా అందజేయడానికి సిద్దంగా ఉన్నానన్నారు. కార్యక్రమంలో స్థానిక పండితులు చామర్తి కపర్థికుమార్, పశువైద్యులు మన్యం రమేష్‌బాబు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే మెచ్చా చొరవతో రూ.2.60కోట్లు మంజూరు

దమ్మపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరావు చొరవతో దమ్మపేట మండలానికి రూ.2.60కోట్ల మేర అభివృద్ధి నిధులు మంజూరి కాబడ్డాయి. అభివృద్దే లక్ష్యంగా దూసుకుపోతున్న మెచ్చా నాగేశ్వరావు ప్రత్యేక చొరవతో మండలంలో నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు భవన నిర్మాణాల కోసం ఈ నిధులు మంజూరి కాబడ్డాయి. మండలంలోని అల్లిపల్లి, పూసుకుంట, సీతారాంపురం, శ్రీరాంపురం, వడ్లగూడెం పంచాయతీ భవన నిర్మాణాల కోసం ఎన్ఆర్ఇఇఎస్ ద్వారా రూ.60లక్షలు, ఐటిడిఎ నిధుల ద్వారా రూ.1కోటి మంజూరి చేయించారు. దీంతో నూతన గ్రామ పంచాయతీలకు పక్కా భవనాలు నిర్మాణం కానున్నాయి.

## నూతన పంచాయతీ భనవాలకు రూ.9.60కోట్ల నిధులు మంజూరు

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:



అభివృద్దే లక్ష్యంగా దూసుకుపోతున్న స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావుకు నియోజకవర్గంలో నూతన పంచాయతీల భవనాలకు రూ.9.60కోట్లతో ప్రత్యేక నిధులు మంజూరి చేయించారు. ఇటీవల ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా రూ.5.80కోట్లను మంజూరి చేయించగా మరలా ఇప్పుడు మిగతా పంచాయతీలకు ఐటిడిఎ నిధులు రూ.3.80కోట్ల రూపాయలను ఎమ్మెల్యే మెచ్చా ప్రత్యేక చొరవతో మంజూరి చేయించారు. దీంతో నూతన పంచాయతీలకు నియోజకవర్గంలో రూ.9.60కోట్లతో నూతన భవనాలు త్వరలో నిర్మాణం కానున్నాయి.

# సంక్షేమ పథకాలు విస్తృతంగా ప్రచారం చేయాలి

**-దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి**

**-మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు, నేతలు**

*కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 11*

గ్రామాల్లో ప్రజాప్రతినిధుల సమన్వయంతో గ్రామ కమిటీలు పనిచేస్తూ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్,నేతలు అన్నారు. కారేపల్లిలోని పార్టీ కార్యాలయంలో శనివారం గ్రామశాఖల అధ్యక్ష కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు అవుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్నాయకత్వంలో రాబోయే రోజుల్లో వైరా నియోజకవర్గంలో లావుడ్యా రాములు నాయక్ బారీ మెజార్టితో గెలుస్తారన్నారు. సంక్షమ్ర పథకాలే పార్టీకి అండగా ఉంటాయని ఎవరు ఎన్ని కుట్రలు చేసినా పార్టీకి జరిగే నష్టమేమీ లేదన్నారు. ఇటీవల కాలంలో మండలంలో ఒక బ్యాచ్ తయారైందని వారి మాటలు ఎవరూ నమ్మడం లేదని, ఎపుడో ప్రజల తిరస్కరణకు గురైనట్లు చెప్పారు. ఇపుడు ఆ నాయకులు వారి



పార్టీ గురించి గ్రామాల్లో ప్రచారం చేస్తే ప్రజలే తరిమి కొడతారన్నారు. గ్రామశాఖ అధ్యక్షులు స్తానిక సర్ప ంచ్, ఎంపిటిసితో మమేకమై పార్టీ బలోపేతం దిశగా ముందుకు సాగాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఎంతో మంది నాయకులు వస్తూ పోతు ఉంటారని, ప్రజాజీవితంలో ప్రజల ఆశీర్వాదం పొందినవారికి సుస్తిర స్తానం ఉంటుందన్నారు బిఆర్ఎస్ పార్టీ స్థాపనలో గ్రామస్తాయి నుండి కార్యకర్తలు బాగస్వామ్యులై పార్టీ ప్రతిష్టను నిలబెట్టాలన్నారు. కొందరు పార్టీపై చేస్తున్న దుష్ప్రచారాలను ప్రజలు గమనిస్తున్నారని సరైన సమయంలో ప్రజలే బుద్దిచెప్తారన్నారు. తులసి వనంలో గంజాయి మొక్కల్లాగా కొందరు తయారయ్యారని వారిని తుంచి వేయాలన్నారు. గ్రామశాఖ అధ్యక్షులు



ప్రభుత్వ సంక్షేమ పథకాలను సామాన్య ప్రజలకు వివరించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయో లేదో పరిశీలించాలన్నారు రా ష్ట్రంలో 24 గంటలు ఉచిత విద్యుత్ను అందిస్తున్న ఘనత తెరాస ప్రభుత్వానిదే అన్నారు ఈ కార్యక్రమంలో తోటకూరి పిచ్చయ్య,ముత్యాల సత్యనారాయణ, బత్తుల శ్రీనివాసరావు, అడపా పుల్లారావు, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, ఎంపిటిసిల సంఘ అధ్యక్షులు దారావత్ పాండ్యానాయక్, శివరాత్రి అచ్చయ్య, అడ్డగోడ అయిలయ్య, మర్స కట్ల రోశయ్య, దేగల ఉపేందర్, మండల బిసి సంఘం అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, గుగులోతు రమేష్, భూక్యా రాంకిషోర్, బానోతు కోటి, గుగులోతు హారు పాల్గొన్నారు

# నూతన దంపతులను ఆశీర్వదించిన నాయకులు

*వైరా, ఫిబ్రవరి11,ప్రభాతవార్త:*

వైరాలోని మురళీకృష్ణ హాస్పిటల్ అధినేత డాక్టర్ కాపా మురళీకృష్ణ బావమరిది లగడపాటి ప్రభాకర్, లక్ష్మీరాజ్యం దంపతుల కుమార్తె డాక్టర్ శ్రీచరిత వివాహం అవినాష్తో స్థానిక కమ్మవారి కళ్యాణ మండపంలో రంగరంగ వైభవంగా జరిగింది. కళ్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకల్లో నూతన దంపతులను రాజకీయ ప్రముఖులు, బంధుమిత్రులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు నూతన దంపతులను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో మురళీకృష్ణ హాస్పిటల్ అధినేత డాక్టర్ కాపా మురళీకృష్ణ, చంద్రకళ దంపతులు, ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు, చిన్నమ్మ దంపతులు, మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్లాల్, బానోతు చంద్రావతి, లావుడ్యా జీవన్లాల్, మున్సిపాల్ చైర్మన్, వైస్ చైర్మన్లు సూతకాని జైపాల్, ముళ్ళపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్రావు, స్వరూప దంపతులు, వైరా వార్త రిపోర్టర్ కొత్తా వెంకటేశ్వరరావు, శారద దంపతులు, 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని దుర్గాప్రసాద్, సునీత దంపతులు, నంబూరి మధు, విజయరాణి దంపతులు డాక్టర్ శ్రీధర్గౌడ్, దివ్య దంపతులు,వుండ్రు శ్యామ్బాబు, వరలక్ష్మి



దంపతులు, కాపా గోపాలరావు, ఆదిలక్ష్మి దంపతులు, పూనాటి అప్పారావు, రాణి దంపతులు, కొమ్మినేని ఆంజనేయ శివప్రసాద్, భారతి దంపతులు, లయన్స్క్లబ్ జిల్లా గవర్నర్ తీగల మోహన్రావు, ప్రభాకర్రెడ్డి, మోతుకూరి మురళీధర్రావు, మురళీధర్రెడ్డి, శివశంకర్ సింహాద్రి, కెవి.ప్రసాద్,శాంతయ్య, పితాని సత్యనారాయణ, దారా శ్రీనివాసరావు, రాజశేఖర్రెడ్డి, యారాల మోహన్రెడ్డి, లయన్స్క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, సీత దంపతులు, రాయపూడి వెంకటేష్, రజిని దంపతులు, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, మధు విద్యాలయం అధినేత మల్లెంపాటి వీరభద్రం, లిటిల్ ఫ్లవర్ స్కూల్ అధినేతలు రమణయ్య, భూమేష్, కౌన్సిలర్లు గుగులోతు లక్ష్మిబాయి, కన్నెగంటి సునీత, సూర్యదేవర విద్యారాణి, చల్లగుండ్ల నాగేశ్వరరావు, ధనేకుల వేణు,రైతుబంధు కన్వీనర్ మిట్టపల్లి నాగి, ఏదునూరి శ్రీను, బాణాల వెంకటేశ్వరరావు,



నాగబత్తిని భాస్కర్రావు, చెరుకూరి చలపతిరావు, రాంబాబు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పారుపల్లి కృష్ణారావు, చింతనిప్పు మురళీధర్రావు, చింతనిప్పు సుధాకర్, శ్రీరామనేని రామస్వామి, లయన్స్ సభ్యులు మిట్టపల్లి నాగేశ్వరరావు, నూకల శ్రీనివాసరావు, ఏపూరి రాజారావు, గద్వాల రవి, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, ఉయ్యూరు రామకృష్ణ, పులి కృష్ణార్జున్రావు, చెరుకూరి శ్రీనివాసరావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, నాళ్ళ నాగేశ్వరరావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూరినత, నూకల ప్రసాదరావు, షేక్ పాషా, మచ్చా రామారావు, డాక్టర్ తుమ్మా శ్రీనివాసరెడ్డి, కన్నెదార హనుమాయమ్మ, మిట్టపల్లి మహాలక్ష్మి, కాటేపల్లి సౌజన్య, వజినేపల్లి సునీత, దారెల్లి హరిత, బంధుమిత్రులు ద్రోణాదుల వెంకట అప్పారావు, అరుణ దంపతులు, గంగవరపు చందర్రావు, కుమారి నూతన దంపతులను ఆశీర్వదించారు.

## శ్రీచరిత, అవినాష్ దంపతులను ఆశీర్వదించిన మదన్లాల్

*వైరా, ఫిబ్రవరి11,ప్రభాతవార్త:*

వైరాలో కమ్మవారి కళ్యాణ మండపంలో జరిగిన లగడపాటి ప్రభాకర్రావు, లక్ష్మీరాజేశ్వరి దంపతుల కుమార్తె వివాహ వేడుకలు పాల్గొన్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్లాల్ నూతన దంపతులైన శ్రీచరిత, అవినాష్ ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో వైరా మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, 11వ వార్డు కౌన్సిలర్ దారెల్లి పవిత్రకుమారి, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, కొత్తా శారద, మేదరమెట్ల శ్రీనివాసరావు, ఏలూరు నర్సింహారావు, బోస్, చింతలపూడి వెంకటేశ్వరరావు, నల్లగొండ నాని,



మడుపల్లి కృష్ణ, రాయపూడి రజిని, మిట్టపల్లి శ్రీలక్ష్మి, వజినేపల్లి సునీత, కాటేపల్లి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

### కౌన్సిలర్తో మాట మంతి

కమ్మవారి కళ్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్లాల్ పలువురు



కౌన్సిలర్లతో కొద్దిసేపు మాట్లాడారు.

**ఎంపి నామా నాగేశ్వరరావును కలిసిన మదన్లాల్**

వైరాలో కమ్మవారి కళ్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎంపి నామా నాగేశ్వరరావును వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్లాల్ మర్యాదపూర్వకంగా పలకరించారు.




## అభివృద్ధి పనులను ప్రారంభించిన మైన్స్ జిఎం



*కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 11*

మాదారం పంచాయతీ పరిదిలోగల గోవిందుతండా గ్రామంలో శనివారం డోలమైట్ మైన్స్ జిఎం శివకుమార్, మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్నాయక్లు మినీవాటర్ప్లాంటు, పాఠశాల కాంపౌండ్ వాల్లను ప్రారంభించారు. డోలమైట్ అభివృద్ధి నిధుల కింద గ్రామపంచాయతీకి మంజూరైన నిదులతో గోవిందుతండా పాఠశాలలో ప్రహారీగోడ నిర్మాణం రూ. 5లక్షల వ్యయంతో మినీ వాటర్ప్లాంటును ఏర్పాటుచేసారు పంచాయతీలో అభివృద్ధి పనులకు సహకారం అందిస్తున్న మైన్స్ యాజమాన్యానికి అజ్మీర నరేష్నాయక్ ధన్యవాదాలు తెలిపారు. పంచాయతీలో మరిన్ని అభివృద్ధి పనులకు యాజమాన్యం సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో డోలమైట్ పర్స నల్మేనేజర్ చిట్టిరాజు, నారాయణ,బానోతు లాలునాయక్, శ్యాంలాల్, అజ్మీర రవినాయక్, నర్సి ంగ్ , సంఘనాయకుల జినరసింహారావు,వీరునాయక్, పాల్గొన్నారు.

## డోలమైట్ ముందు రెండోరోజు కార్మికుల నిరసన



*కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 11*

మాదారం డోలమైట్ మైన్లో రైల్వే కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న కారి ్మకుల సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన నిరసన దీక్షలు శనివారం రెండో రోజుకు చేరుకుంది. కార్మికులు యూనియన్ నాయకులు మైన్స్ కు వెళ్లే రహదారి ముందు ప్లేకార్డులు పట్టుకుని నిరసనను తెలిపారు సిఐటియు నాయకులు జి నరసింహారావు, ఎన్డీ మండల కార్యదర్శి వై ప్రకాష్లు మాట్లాడుతూ రైల్వే కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంతోపాటు నెలకు 26 పనిదినాలు కల్పించాలని కోరారు. అసంఘిటిత కార్మికులను కార్మికులుగా గుర్తించి చట్ట బద్దత హక్కులు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు 9 సంవత్స రాలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేదని ఆరోపించారు. కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుంటే ప్రత్యక్ష ఆందోళనకు సంసిద్దమౌతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుర్రం వెంకన్న, బాదావత వీరు. ఖైరుద్దీన్, ఇబ్రహీం, జి రవికుమార్, హుస్సేన్, లక్ష్మీనారాయణ, కళావతి, వీరన్న, ఇబ్రహీం, ప్రసాద్, మీరా, బాదావత్ కృష్ణ, బానోతు వీరు అజ్మీర హరి పాల్గొన్నారు.

## రేవంత్రెడ్డిని కలసిన సింగరేణి కాంగ్రెస్ నేతలు



*కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 11*

త హాత్ సే హాత్ జోడో పాదయాత్రలో పాల్గొంటున్న టిపిసిసి అధ్యక్షులు రేవంత్రెడ్డిని శనివారం మండలానికి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, వైరా నియోజకవర్గ ఇంచార్జి దరావత్ రామ్మూర్తి నాయక్లు కలిసారు. స్థానిక రాజకీయాలతోపాటు జిల్లాకు సంబందించి పలు అంశాలను ముచ్చటించినట్లు తెలిపారు. ం డోలమైట్ మైన్కు సంబందించి భూ నిర్వాసితుల సమస్యలు బాదితకుటుంబాల విషయమై చర్చించినట్లు తెలిపారు. త్వరలోనే మాదారండోలమైట్లో పర్యటిస్తానని చెప్పినట్లు తెలిపారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు, ప్రజాప్రతినిధులు



*తల్లాడ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*

అన్నారుగూడెం గ్రామపంచాయితీ కార్యదర్శి వేణును పలువురు ఆశీర్వదించారు. శనివారం రాత్రి వేణు వివాహం సందర్భంగా ఒక్కటైన జంటను ఎంపిపి దొడ్డా శ్రీను, డిఎల్‌పిఓ వాసిరెడ్డి ప్రభాకర్‌రావు, ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, సర్పంచ్‌లు మారెళ్ళ మమత, నల్లమోతు మోహన్‌రావు, జొన్నలగడ్డ కిరణ్, ఉమా ఉదయ్, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, కొత్తగుండ్ల వెంకటేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీను, పంచాయితీ కార్యదర్శులు అయ్యదాస్, ఆపరేటర్లు జర్నలిస్టులు ఎండి. బహదూర్, సీతారాములు, విజయ్ తదితరులు ఆశీర్వదించిన వారిలో ఉన్నారు.

## కందుకూరు గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా



*సత్తుపల్లి, ప్రభాతవార్త :*

తనకు జన్మనిచ్చిన స్వగ్రామమైన కందుకూరు గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి నాకు జన్మనిచ్చిన గ్రామ ఋణం తీర్చుకుంటానని హెట్రోడగు అధినేత, సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్, రాజ్యసభ సభ్యులు డా.బండి పార్ధసారధరెడ్డి అన్నారు. వేంసూరు మండలం కందుకూరు గ్రామంలో గ్రామదేవత అయిన గొంతేలమ్మ దేవాలయం, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా అన్నారు. అనంతరం గ్రామంలోని సీసీ రోడ్లకు ఎంపీ భూమి పూజ చేశారు. గొంతేలమ్మతల్లి దీవెనలు, అశీస్సులతో తనకు జన్మనిచ్చిన గ్రామాన్ని దశల వారీగా ప్రజల కావాల్సిన అన్ని సమస్యలను తీర్చిదిద్దుతానని ఈ సందర్భంగా గ్రామప్రజలకు ఆయన భరోసా ఇచ్చారు. గ్రామంలో ఆయనకు మేళతాళాలతో తోటి పూలజల్లులు కురిపిస్తూ



మహిళలు, గ్రామస్తులు ఎదురేగి పెద్ద ఎత్తున స్వాగతం పలికి అమ్మవారి దేవాలయం వద్ద ఎంపీ పార్ధసారధరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పెద్ద ఎత్తున భక్తులు హాజరుకాగా వారికి సంపత్తి భోజనాలను ఏర్పాటు చేసి స్వయంగా ఎంపీ పార్ధసారధిరెడ్డి, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యలు భోజనాన్ని వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, సర్పంచ్ బొరుగు చిట్టయ్య, ఉపసర్పంచ్ గొర్ల ప్రభాకర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, జడ్పీటీసీ మారోజు సుమలత, బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాల వెంకటరెడ్డి, బిఆర్‌ఎస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రావూరు శ్రీనివాసరావు, ఎంపీడీవో వీరేశం, పలు గ్రామాల నుండి హాజరైనటువంటి ప్రజలు, బీఆర్‌ఎస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వాల్మీకి బోయ కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చడం పట్ల హర్షం



*పెనుబల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వాల్మీకి బోయ కులస్థులను ఎస్టీ జాబితాలో చేరుస్తూ తెలంగాణ అసెంబ్లి నందు ఏకగ్రీవ తీర్మానం చేయడం పట్ల శనివారం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన వాల్మీకి బోయ కులస్థులు హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలోని కార్యాలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జట్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, వియం. బంజర్ సర్పంచ్ తావూ నాయక్, వాల్మీకి బోయ నాయకులు పోతురాజు కృష్ణ, కొంకాల సత్యనారాయణ, నల్లబోతుల వెంకటేశ్వరరావు ,పెనముక్కల శ్రీనివాసరావు, కన్నెకంటి నరసింహారావు, నాగేశ్వరరావు, దుర్గారావు, సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.


## పలు కుటుంబాలు పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర



*పెనుబల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*


సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పెనుబల్లి మండలంలో శనివారం పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. పెనుబల్లికి చెందిన మల్లెల మారేశ్వరరావు ఇటీవల మృతిచెందగా కుటుంబాన్ని పరామర్శించి, చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే గ్రామానికి చెందిన మల్లెల కృష్ణ మాతృమూర్తి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే వీయం. బంజర్‌కు చెందిన వనమా సాంబశివరావు మృతిచెందగా చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

## రేవంత్‌రెడ్డిని కలిసిన తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు



*తల్లాడ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*

ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి సంభాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు. రేవంత్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కటికి కిరణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు భుక్య అంజయ్య, షేక్ జమాల్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.




## 59 జీవోలో పేదలకు పట్టాలు పంపిణీకి సిద్ధం



*కల్లూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*

కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని కల్లూరు మండలంలో 28 మందికి, పెనుబల్లి మండలంలో 25 మందికి, తల్లాడ మండలంలో 28 మందికి, సత్తుపల్లి మండలంలో 289 మందికి, వేంసూరు మండలంలో 112 మందికి మొత్తం 482 మంది పేద ప్రజలకు పట్టాలు పంపిణీ చేసేందుకు సిద్ధం చేసినట్లు ఆర్డిఓ సీహెచ్. సూర్యనారాయణ తెలిపారు. 2014 సంవత్సరంలో ప్రభుత్వ స్థలంలో నివాసం ఏర్పరచుకుని 125 గజాల వరకు ఆక్రమించుకున్న పేద కుటుంబాల వారికి ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టాలు పంపిణికి సిద్ధమైనట్లు ఆర్డిఓ తెలిపారు. గతంలో మీ సేవ ద్వారా మొత్తం 792 మంది దరఖాస్తులు చేసుకున్నవారి ఆధారాల ప్రకారం ఇంటింటికి వెళ్ళి రెవెన్యూ సిబ్బంది పరిశీలించడం జరిగిందని, 482 మంది అర్హత ప్రకారం 58 జీవో నిబంధన ప్రకారం పట్టాలను సిద్ధం చేయడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే అర్హత పట్టాలను పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యాలయంలో డిఏఓ వివి. శకుంతల, డిటి వెంకటేశ్వర్లు తమ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి, అర్హత జాబితా సిద్ధం చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

## ఇద్దరు విద్యార్ధినిలు అదృశ్యం

*కల్లూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*





కల్లూరు ఎస్‌సీ సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంఇసి చదువుతున్న విద్యార్ధినిలు నిషిద్ద (ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం గ్రామం), గుర్రం అశ్విత (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం లోకల్)లు శనివారం ఉదయం నుండి కళాశాలలో కనిపించడం లేదని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత కల్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ఎస్సై రఘు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వెంగన్నపేటలో కంటి వెలుగు కార్యక్రమం



*తల్లాడ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త*

కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని వెంగన్నపేటలో మాజీ సర్పంచ్ అనుమోలు బుద్దిసాగర్ వైద్యపరీక్షలు చేయించుకున్నారు. మండలంలో కంటి వెలుగు కార్యక్రమం మంగాపురం, వెంగన్నపేట గ్రామాలలో జరుగుతుంది. ఈ సందర్భంగా అవసరమున్న వారికి కళ్ళజోళ్ళు వెంటనే పంపిణీ చేస్తున్నారు.

# ఎస్టీ జాబితాలో బీసీ కులాలను చేర్చు తీర్మానాన్ని వెనక్కు తీసుకోవాలి

## జరుపుల లక్ష్మీ తిరుపతి నాయక్

*డిండి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో బీసీ జాబితాలో ఉన్న వాల్మీకి బోయలతో పాటు బేదర, కిరాత, మాలి, తలయారి, చుండు వాల్లు, కాయితీ లంబాడా, బాట్ మధురాలు, చమర్ మధురాలను ఎస్టీ తెగల జాబితాలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మాణాన్ని ఉపసంహరించుకోవాలని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జరుపుల లక్ష్మీ తిరుపతి నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం డిండి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో పాలక పార్టీల ఓటుబ్యాంకు రాజకీయాల కోసం ఎస్టీ జాబితాలో ఇతర కులాలను కలిపేందుకు ఉమ్మడి రాష్ట్రం నుండి ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం గిరిజనుల రిజర్వేషన్ పెంచకుండానే గత నెలలో కొత్తగా 15 బీసీ కులాలను ఎస్టీ జాబితాలో కలిపి గిరిజనులకు ద్రోహం చేసిందని ఆరోపించారు. వాల్మీకి బోయలను ఎస్టీలో కలిపేందుకు 2004లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆంధ్రా యూనివర్సిటీ ఆంత్రో పాలజీ డిపార్మెంట్ ద్వారా సర్వే చేయించారని అందులో వాల్మీకి బోయలను గిరిజన తెగల లక్షణాలు లేవని ఆ నివేదిక తేల్చి చెప్పిందని తెలిపారు. ఎస్టీ జాబితాలో కొత్త కులాలను కలపడం, తొలగించడం కేంద్ర ప్రభుత్వానికి అధికారాలు ఉంటాయి. కానీ కేంద్ర ప్రభుత్వం సైతం ఈ సూత్రాలను పాటించకుండా ఇష్టానుసారం ఎస్టీ జాబితాలో కొత్త కులాలను కలవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం ఇటువంటి చర్యలకు పాల్పడుతు న్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని కేంద్రానికి పంపకుండా వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే గిరిజన సంఘాలను కలుపుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.






## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:*



బోదులబండ గ్రామం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలైనాయి. ముజ్జుగూడెం గ్రామంకు చెందిన షేక్.యాకూబ్, రామచంద్రాపురం గ్రామంకు చెందిన పిన్నబోయిన నాగేశ్వరరావు టివిఎస్ మోపెడ్ వాహనం పై బోదుబండ గ్రామం నుంచి నేలకొండపల్లికి వస్తుండగా బోదులబండ గ్రామం వద్ద గల మూల మలుపులో ప్రమాదవశాత్తు చెరకు తోటలోకి టివిఎస్ మోపెడ్ వాహనం వేగంగా వెళ్ళి పడటంతో ఇద్దరికి తీవ్ర గాయాలైనాయి. గాయపడిన ఇరువురు యువకులను గ్రామస్తులు నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్‌కు వైద్యం నిమిత్తం తరలించారు.

## ఎమ్మెల్యేను విమర్శించే హక్కు కాంగ్రెస్ నాయకులకు లేదు: చైర్మన్



*ఆలేరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:*

ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి విమర్శించే హక్కు కాంగ్రెస్ నాయకులకు లేదని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య హెచ్చరించారు. శనివారం పట్టణ కేంద్రంలో స్తానిక చైర్మన్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ వేలకోట్ల రూపాయలతో యాదాద్రి అభివృద్ధి జరిగితే జీర్ణించుకోలేకనే కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఆటో కార్మికులకు, రోడ్డు విస్తరణలో దుకాణాలు కోల్పోయిన బాధితులకు తొందర్లో ఎమ్మెల్యే శుభవార్త తెలియజేస్తారని చెప్పారు. మరోసారి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేశ్, మార్కెట్ వైస్ చైర్మన్ గ్యాద పాక నాగరాజు, జిల్లా గ్రంథాలయం బాలస్వామి, పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేషం, యూత్ అద్యక్షులు పూల శ్రవణ్, జల్లి నరసింహులు, ముదిగొండ శ్రీకాంత్, చిమ్మి శివమల్లు, ఎండి ఫయాజ్, అంజన్ కుమార్, బింగి గణేస్, మన్నె సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## హమారా ప్రసాద్ దిష్టిబొమ్మ దహనం



*ఆలేరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:*

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై ద్వేషపూరితమైన వ్యాఖ్యలు చేసి కోట్లాది మంది దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన మతోన్మాది హమారా ప్రసాద్ మాట్లాడినటువంటి మాటలకు వ్యతిరేకంగా బిఎస్పీ అధ్యక్షులు వల్లూరి సుధాకర్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంకు జిల్లా అద్యక్షులు హాజరై మాట్లాడుతూ హమర ప్రసాద్‌కు మరణ శిక్ష విదించాలని డిమాండ్ చేశారు. ఆలేరు పోలీస్ స్టేషన్‌లో ఫిటిషన్ ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అద్యక్షులు ఉప్పల జహంగీర్, జిల్లా మహిళ కన్వీనర్ సంతోష, సరిత, జిల్లా కన్వీనర్ అజయ్, ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి శ్రీశైలంగౌడ్, భువనగిరి నియోజకవర్గ మహిళా కన్వీనర్ రజిత, లావణ్య, ఆలేరు మండల అద్యక్షులు నవీన్, రాజాపేట మండల అధ్యక్షులు ప్రకాష్, గుట్ల మండల అద్యక్షులు వెంకటయ్య, ఆలేరు మండల ప్రధాన కార్యదర్శి కార్తీక్, సేక్టర్ అధ్యక్షులు శ్రీకాంత్, కొమురయ్య, గోలనుకొండ గ్రామ ఉపాధ్యక్షులు స్వామి, జాన్ శ్రవణ్, శ్రీకాంత్, ఇంద్రనవీన్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుడికి ఆర్ధిక సహాయం అందజేత



*బీబీనగర్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం రావిపహాడ్ గ్రామానికి చెందిన బానోతు అనిల్‌కుమార్ ఆల్ ఇండియా షార్ట్ పుట్(జాతీయ స్థాయి) పోటీలకు ఎన్నికైన సందర్భంగా క్రీడల్లో పాల్గొనేందుకు వెళ్లేందుకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో అందుకు బిజెపి జిల్లా అధ్యక్షులు పివి.శ్యామ్‌సుందర్‌రావు సమకూర్చిన రూ.10 వేలను శనివారం అందజేశారు. జాతీయ స్థాయి క్రీడల్లో మంచి ప్రతిభ కనపర్చి గ్రామానికి, జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అశోక్, మండల ప్రధాన కార్యదర్శి వెంపటి సుదర్శన్, చెవ్వగోని గణేష్, బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరుప్పల శ్రీధర్, దేవరుప్పల పృధ్వీ రాజ్, ఐటి సెల్ జిల్లా కో-కన్వీనర్ గోరుకంటి శివకుమార్ తదితరులున్నారు.

## వ్యక్తి ప్రాణాలు కాపాడిన బీబీనగర్ పోలీసులు



*బీబీనగర్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

ఆర్థికపరమైన ఇబ్బందులతో కలత చెంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఓ వ్యక్తిని పోలీసులు కాపాడిన సంఘటన శనివారం బీబీనగర్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్ఐ సైదులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గత 18 సం.రాలుగా బీబీనగర్ మండల కేంద్రంలో నివాసం ఉంటున్న ఓ వ్యక్తి కుటుంబంలో ఆర్థికపరమైన సమస్యలు తలెత్తడంతో మండల కేంద్రంలోని రైలు పట్టాలపై ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సమీప బంధువులకు సమాచారం ఇవ్వగా వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఫోన్ సిగ్నల్స్ ఆదారంగా రైలు పట్టాలపై గాలింపు చర్యలు చేపట్టి వ్యక్తిని కాపాడి కౌన్సిలింగ్ ఇచ్చారు. అనతంరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసులు హరి, సతీస్, నరేష్‌లను ఈ సందర్భంగా ఎస్ఐ సైదులు అభినందించారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

*చౌటుప్పల్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ శివారులో ఈ నెల 5వ తేదీన మోటార్ సైకిల్ అదుపు తప్పి చెట్టుని ఢీకున్న ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురైన మంత్రి సత్తిబాబు(30) ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం తెల్లవారు జామున మృతి చెందాడు. మృతుని మామ మూడెడ్ల వెంకటేశ్వర్‌రావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నారు.

## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:*

ఈ నెల 12వ తేదీన నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు నూతక్కి గంగాధరరావు సేవా కమిటి ఆధ్వర్యంలో జరుగనున్న నెల నెల వైద్య శిభిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్య శిభిరం నిర్వాహకుడు, నేలకొండపల్లి మండల సిపిఎం నాయకుడు ఏటుకూరి రామారావు తెలిపారు. శనివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ఈ వైద్య శిభిరంలో బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్య చికిత్సలు అందించడంతో పాటు వంద రూపాయలకే మందులను పంపిణీ చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఈ వైద్య శిభిరాన్ని ప్రతి నెల రెండవ ఆదివారం నిర్వమించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ శిభిరంలో అనుభవజ్ఞులైన వైద్యులు రోగులకు వైద్య సేవలు అందిస్తారని ఆయన చెప్పారు. ఈ వైద్య శిభిరంలో డాక్టర్ కొల్లి నీనుధీప్, డాక్టర్ కే.ధర్మేంద్ర వైద్య సేవలు అందిస్తారని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో వైద్య శిభిరం నిర్వాహకులు, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాల ద్వారానే గురవయ్య ఆశయాలు సాధిద్దాం

*పెన్‌పహాడ్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:*

మాజీ సీపీఎం ఉమ్మడి తుంగతుర్తి, సూర్యాపేట డివిజన్ కార్యదర్శి దనియాకుల గురవయ్య 24 వర్ధంతిని నాగులపాటి అన్నారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురవయ్య చిత్రపటానికి ఆయన సతీమణి మాజీ సర్పంచ్ దనియాకుల లక్ష్మమ్మ పూలదండతో శ్రద్దాజలి ఘటించారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1999 ఫిబ్రవరి 11న సూర్యపేటలో కాంగ్రెస్ హంతక మూట అతి కిరాతకంగా దారికాసి గురవయ్యను హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన చనిపోయి 24 సంవత్సరాలు కావస్తున్న నేటికి జెండా ఆధ్వర్వంలో పోరాటాలు కొనసాగిస్తూనే ఉన్నామని అన్నారు. రానున్న కాలంలో పేద ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలపై పోరాటం చేస్తామని అప్పుడే గురవయ్య ఆశించిన ఆశయాలు నెరవేర్చిన వాల్లం అవుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రనపంగ కృష్ణ, వెంకటేశ్వర్లు, సత్యం, వెంకన్న, దనియాకుల శ్రీను, సైదులు, వెంకన్న, సతీష్, బిక్షం, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

# తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు ఓ చాన్స్ ఇవ్వండి

**- సింగరేణిలో దోపిడీపై విచారిస్తాం**

**- పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి**





ఇల్లెందు, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి చాన్స్ ఇవ్వండంటూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందులో శనివారం జేకే-5 ఓపెన్ కాస్ట్ గని వద్ద ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణిలో భారీ దోపిడీ జరుగుతుందని ఆయన ఆరోపించారు. తాము అధికారంలోకి రాగానే సింగరేణి దోపిడీపై విచారణ చేపడతామని, అందుకు తొలి సంతకం చేస్తామన్నారు. ఓపెన్‌కాస్ట్‌ను ప్రవేటకు ఇచ్చి దోపిడీకి తెర లేపారని తెలిపారు. దోపిడీ చేసిన వారిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. సింగరేణిలో రెగ్యూలర్ కార్మికులను తొలగించి కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పెట్టి ప్రభుత్వం శ్రమ దోపిడికి పాల్పడుతుందని ఆయన విమర్శించారు. దీనికి ప్రధాన కారకుడు సీఎండీయేనని ఆరోపించారు. సీఎండీని ఎంత కాలం ఆ పదవిలో ఉంచుతారని ప్రశ్నించారు. రాష్ట్రంలో గత ఎన్నికల్లో కాంగ్రెస్ టిక్కెట్‌పై గెలిచి, బీఆర్ఎస్‌కు అమ్ముడు పోయిన ఎమ్మెల్యేలను వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని రేవంత్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ బ్రాంచి కార్యదర్శి జగన్నాథం, మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్, నాయకులు జానీ, దళ్‌సింగ్‌నాయక్ పాల్గొన్నారు.

# డెస్క్ జర్నలిస్టులూ.. వర్కింగ్ జర్నలిస్టులే

## ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ



ఖమ్మం, ప్రభాతవార్త

డెస్క్ జర్నలిస్టులు సైతం వర్కింగ్ జర్నలిస్టులేనని, జర్నలిస్టులకు కేటాయించే ఇండ్ల స్థలాల ప్రక్రియలో అర్హులైన అందరికీ అందుతాయని రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జర్నలిస్టులకు నిర్వ హంచే శిక్షణ తరగతుల్లో పాల్గొనేందుకు వెళ్తున్న నేపథ్యంలో శనివారం ఖమ్మంలోని ఓ ప్రయివేట్ హోటల్‌లో టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, కార్యదర్శి చిర్రా రవి, టెంజూ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్‌రెడ్డి, బొల్లం శ్రీను, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు వెన్న బోయిన సాంబశివరావుల ఆధ్వర్యంలో డెస్క్ జర్నలిస్టులు ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, మారుతి సాగర్‌లను మర్యాద పూర్వకంగా కలిశారు. డెస్క్ జర్నలిస్టుల అధ్యక్ష, కార్యదర్శులు ప్రతాపురం శ్రీనివాస్, బొమ్మగాని వంశీ(పిచ్చయ్య) ఆధ్వర్యంలో అల్లం నారాయణకు మెమోరాండం అందజే శారు. అనంతరం నూతన డెస్క్ జర్నలిస్టుల కమిటీని అల్లం నారాయణ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనవరి 18న ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ బహిరంగ సభలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు పక్షం రోజుల్లోనే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపునకు శ్రీకారం చుట్టడం అభినంద నీయమన్నారు. ఇండ్ల స్థలాల పంపిణీ కార్యక్రమంను రాష్ట్ర మంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్, తన్నీరు హరీశ్‌రావులు వేగవంతం చేసి జర్నలిస్టుల కుటుంబాలలో ఆనందాన్ని నింపారని తెలిపారు. రాష్ట్రంలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఈ కార ్యక్రమంలో టీయూడబ్ల్యూజేఎఫ్ ఉపాధ్య క్షులు రతన్, అచ్చిరెడ్డి, కోశాధికారి అంజి, లీడర్లు రాజేంద్రప్రసాద్, బిక్కి గోపి, యల మందల జగదీష్, ముత్యాల కోటేశ్వరరావు, పి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగవైభవంగా "గరగలు" ఊరేగింపు

**-జాతరలో అట్టహాసంగా ద్వితీయ ఊరేగింపు**

**-గ్రామపురవీధులలో ఊరేగింపుగా వెళ్ళిన అమ్మవారి ప్రతిరూపాలు**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతరలో అమ్మవారి ప్రతిరూపాలైన ఊరేగింపు కార్యక్రమం శనివారం దుమ్ముగూడెం పురవీధులలో అంగరంగవైభవంగా జరిగింది. ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతర మహోత్స వములు దుమ్ముగూడెం గ్రామంలో ఈ నెల 6వ తేదీన ప్రారంభమయ్యాయి. జాతర 6వ రోజు అమ్మవారి ప్రతిరూపాలైన గరగలు ద్వితీయ ఊరేగింపు కార్యక్రమం మేళ తాళాలు డప్పు వాయిద్యాలు, సాంప్రదాయ నృత్యాల నడుమ వైభవంగా నిర్వహించారు. తొలుత దేవాలయం వద్ద అమ్మవారి ప్రతిరూపాలైన గరగలను నూతన పట్టువస్త్రాలతో అలంకరించి దేవాలయం వద్ద నుండి ధ్వజస్థంభంకు చేర్చి పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం నుండి గరగలు ఊరేగింపు కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు అనేక మంది భక్తులు ముత్యాలమ్మ దేవాలయానికి చేరుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పురవీధుల్లో ఊరేగింపుగా వెళ్ళిన గరగలకు గ్రామంలోని గడప గడపకు వెళ్ళగా ప్రజలు మంగళహారుతులు ఇచ్చి ప్రసాదాలను నివేదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చుక్కా గణేష్‌రెడ్డి, పలువురు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శనివారం రాత్రి సాంస్కృతిక కా ర్యక్రమంలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా మార్తేరు వారిచే ఆర్గనైజర్ ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో సూపర్ డూపర్స్ యాకర్స్ నటించిన ప్రేమ్ కుమార్ ఆర్ట్స్ అనే కార్యక్రమం ప్రేక్షకులను అలరించింది. ఉభయ రాష్ట్రాలలో ప్రసిద్ధిగాంచిన ప్రేమ్‌కుమార్ ఆర్ట్స్ నిర్వహించిన కార్యక్రమాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో ప్రేక్షకులు దుమ్ముగూడెం తరలి వచ్చారు. ఇదిలా ఉండగా ఆదివారం సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా శ్రీదేవీ డ్రామా కంపెనీ పల్సర్‌బైక్ ఝాన్సీ అండ్ రమేష్ మాస్టర్ ఆధ్వర్యంలో విశాఖపట్నం వారిచే బాలు ఫైటర్స్ డ్యాన్స్ హంగామా కార్యక్రమం జరగనుంది.



# ముత్యాలమ్మ తల్లి ఎంతో మహిమ గల దేవత

**తుమ్మల నాగేశ్వరరావు**

**-దేవాలయం ఆధ్వర్యంలో నిర్మించిన కళ్యాణమండపాన్ని ప్రారంభించిన తుమ్మల**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారికి మహిళలు ఉన్న తల్లిగా ఎంతో ప్రసిద్ధి గాంచిందని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. దుమ్ముగూడెంలో జరుగుతున్న శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతర సందర్భంగా శనివారం ఆయన అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు రాగానే ఆలయ సిబ్బంది కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో తుమ్మలను ఆలయంలోనికి తీసుకు వెళ్లారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో గుడి సమీపంలో నిర్మించిన శ్రీముత్యాలమ్మ తల్లి సీతాలత కళ్యాణ మండపాన్ని తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. దినదినాభివృద్ధి చెందుతూ అమ్మవారి దేవాలయం ఎంతో ప్రసిద్ధి గాంచిందని, రాష్ట్రం నలుమూలల ఎంతోమంది అమ్మవారి భక్తులు ఉన్నారని, జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అద్యక్షుడు చుక్కా గణేష్‌రెడ్డి, సీపీయం పార్టీ జిల్లా నాయకుడు, దేవస్థానం స్ట్రీరింట్ కమిటీ సభ్యుడు యలమంచి రవికుమార్, ఎండీ హలీమ్‌ఖాన్, సర్పంచ్‌లు మట్టా వెంకటేశ్వరరావు, సోడి జ్యోతి, బిఆర్ఎస్ నాయకులు సాగి శ్రీనివాసరాజు, తోటమళ్ళ సుధాకర్, పిలకా నాగేందర్‌రెడ్డి పలువురు ఆలయ కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో అరుణ్‌సాగర్ పురస్కారాలు




భద్రాచలం ప్రభాతవార్త: ప్రముఖ కవి, విలక్షణ జర్నలిస్ట్ అరుణ్‌సాగర్ పేరిట ప్రతీ సంవత్సరం ఇచ్చే పురస్కారాలను భద్రాచలంలోని శ్రీ వీరభద్ర ఫంక్షన్ హాల్ నందు అరుణ్‌సాగర్ పురస్కారాల సభ ముస్తాబయ్యింది. ఈ సంవత్సరం అరుణ్ సాగర్ పురస్కార జ్ఞాపికలను [illegible] కే. రామచంద్రమూర్తి, కవయిత్రి కుప్పిలి పద్మకు అందించనున్నట్లు అరుణ్‌సాగర్ ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ఫిబ్రవరి 12వ తేదీన ఉదయం 10 గంటల 30 నిమిషాలకు భద్రాచలం నందు పురస్కార సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా అవార్డుల ప్రధానం ఉంటుందని తెలిపారు. అరుణ్ సాగర్ పురస్కారాల సభకు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, గౌరవ అతిథులుగా తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్, ప్రముఖ వాగ్గేయకారుడు, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, టీఎస్పీఎస్సీ మాజీ చైర్మన్ గంటా చక్రపాణి, ఆంధ్రజ్యోతి సంపాదకులు కే.శ్రీనివాస్, సాక్షి పత్రిక సంపాదకులు వద్దెల్లి మురళి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నటులన అరుణ్‌సాగర్ ట్రస్ట్ ప్రతి నిధులు తెలియజేశారు. కవులకు, రచయితలకు, జర్నలిస్టులకు వేదికగా జరుగుతున్న ప్రముఖ కవి, జర్నలిస్ట్ అరుణ్‌సాగర్ పురస్కారాల సభకు అభిమానులు, కవులు, జర్నలిస్టులు, సంఘ సంస్కర్తలు, పుర ప్రముఖులు, రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని అరుణ్‌సాగర్ ట్రస్ట్ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.